తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :17 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం జులై 12, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## యూనివర్సిటీల్లో పెత్తనానికి
# కేంద్రం యత్నం

- రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ,జులై 11(తెలుగు వెలుగు):** హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్‌ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల మిగతాది 2లో...



# హిందీని గుడ్డిగా
# వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

**హైదరాబాద్, జులై 11(తెలుగు వెలుగు):** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని మిగతాది 2లో...

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు
# హరీష్ రావు

- కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు ఆందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్, 11(తెలుగు వెలుగు):** కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసారు మిగతాది 2లో...




# 75 ఏళ్లు రాగానే
# రిటైర్మెంట్ తీసుకోవాలి

మోహన్ భగవత్ వ్యాఖ్యలు
మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు
భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్
2లో

## పన్ను ఎగవేతలు
# అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి
అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



2లో

## తెలంగాణలో
# ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ
94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



2లో

# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తాజ్ కృష్ణ హెూటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి
భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్, జులై 11(తెలుగు వెలుగు):**

హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హెూటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా



మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను
# తొలగించాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్



2లో

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం



జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతు



న్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం‘ అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.


## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్ల పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టలని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టలను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేందప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

## బిసి రిజర్వ్వషన్లతో నీకేం సంబంధం

- నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా



**హైదరాబాద్, జులై 11(తెలుగు వెలుగు):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారుకవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

- రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి



**హైదరాబాద్, జులై 11(తెలుగు వెలుగు):** బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

### పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

### అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి, జులై 11(తెలుగు వెలుగు):** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల పక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

**హైదరాబాద్, జులై 11(తెలుగు వెలుగు):**తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

## 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

### మోహన్ భగవత్ వ్యాఖ్యలు

### మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

### భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్



**న్యూఢిల్లీ, జులై 11(తెలుగు వెలుగు):**రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

**తిరుమల, జులై 11(తెలుగు వెలుగు):** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# గురు పౌర్ణమి సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్‌కు సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి( ఏర్గట్ల మండలం):** గురు పౌర్ణమిను పురస్కరించుకొని తమకు విద్య బుద్ధులు నేర్పిన బాల్కొండ జడ్పీ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జైడి రాజ్ కుమార్ ను ఆయన వద్ద విద్య బుద్ధులు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. పిడి రాజ్ కుమార్ సార్ తమను క్రీడల్లో ప్రోత్సహించారని అందువల్ల తమకు మంచి గుర్తింపు వచ్చిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జైపాల్, బ్రిడ్జెస్, ముత్తన్న,సాయిలు,మనోజ్,తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్సై పడాల రాజేశ్వర్‌ను కలిసిన బహుజన నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి (ఏర్గట్ల మండలం)**ఏర్గట్ల ఎస్సై గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పడాల రాజేశ్వర్ ను ఏర్గట్ల మండలంలోని అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు బాంషేఫ్ సభ్యులు, బహుజన నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రత లు కాపాడ విషయంలో తమ సహకారం ఉంటుందని ఎస్ఐకి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ గన్నవరపు రాజేశ్వర్, రాజేష్ రక్షక్,శోభన్,పౌలింగ్, నేత రవి,భూమేష్,తదితరులు,పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాల పంపిణీ




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**అనపర్తి మండలం మహేంద్రవాడలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి రంగంపేట మండలం ఈలకొలనులో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఇంటింటికి కరపత్రాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన బిజెపి నేత కరక డాకయ్యను పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ సీనియర్ బిజెపి నాయకుడు కర్క డాకయ్య గురువారం రాత్రి అస్వస్థతకు గురై చికిత్స నిమిత్తం ఒమిని హాస్పిటల్ లో చేరారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఒమిని హాస్పిటల్ ను సందర్శించి డాక్కయ్యని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకు న్నారు. వైద్యులను అడిగి ప్రస్తుత ఆరోగ్యపరిస్థితి గురించి విషయాలు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలనీ వైద్యులకు సూచించారు.

# ఈ నెల 13న నగర సంకీర్తన



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 10:** జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 13 న ఉదయం 6 గంటలకు పట్టణంలోని శ్రీరామ్ మందిరం లో 163 వ నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ వినోద్ ప్రభు ఒక ప్రకటనలో తెలిపారు. హరేకృష్ణ మహామంత్రం తో ప్రారంభమై శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీ కృష్ణుడి కీర్తనలు ఆలపిస్తూ శ్రీరాం మందిర్ వీధుల్లో శోభాయాత్ర జరుగుతుందని వివరించారు. శోభాయాత్ర అనంతరం సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ విభీషణ్ ప్రభు ద్వారా సత్సంగ ప్రవచనం, భగవద్గీత శ్లోక పఠనం శ్రీ నరసింహ హారతి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు సాంప్రదాయ వేశధారణతో రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ అదే రోజు ఉదయం 7 గంటలకు 128 వ పల్లె సంకీర్తన జరుగుతుందని ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధి లక్ష్మణ్ మరొక ప్రకటన లో తెలియజేసారు. గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి గ్రామ వీధుల్లో హరినామ స్మరణతో శోభాయాత్ర జరుగుతుందని, చిన్నారులు గోపిక,కృష్ణ వేషధారణతో నృత్యాలు చేస్తూ గ్రామస్థులను అలరిస్తారని పేర్కొన్నారు. హుగ్గెల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల భక్తులు సంకీర్తన కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని వెల్లడించారు

## భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవ కార్యక్రమానికి శ్రీ భేరి రామచందర్ యాదవ్ గారిని ఆహ్వానించిన రికగ్నైజ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం






**హైదరాబాద్:** రవీంద్రభారతిలో జులై 15వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్ యూ పి పి టి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవ కార్యక్రమానికి పరిగి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆహ్వానించడం జరిగింది. ఆహ్వాన పత్రం అందుకున్న బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ఇంత చక్కని కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భాష అనేది చాలా గొప్ప నైనది అని భాష అనేది మనలోని భావవ్యక్తీకరణ అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు శ్రీ శానమోని నరసింహులు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శశి యాదవ్ ప్రధాన కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు. తెలుగు భాష ఉపాధ్యాయుల పాత్ర భాషా పండితుల పదోన్నతి కృతజ్ఞత సభ నిర్వహించడం జరుగుతుంది అని శ్రీ శానమోని నరసింహులు రాష్ట్ర అధ్యక్షులు గారు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల నుండి భాషా పండితులు భాషా ఔత్సాహికులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు భేరి రామచందర్ యాదవ్. ఈ ఆహ్వాన ప్రక్రియ కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహులు సంయుక్త కార్యదర్శి ఎండి. ఆమెర్ పాషా, మరియు గౌరవాధ్యక్షులు గోపాల్ జి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల నడ్డి విరిసే విధంగా విద్యుత్తు బిల్లులు : మాజీ ఎమ్మెల్యే "సత్తి "



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ బిల్లులు అన్ని వర్గాల ప్రజల నడ్డి విరిసే విధంగా ఉన్నాయని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ మంచి పనైనా చేయాలనే చిత్తశుద్ధి ఉంటే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన విధంగా అమలు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ట్రూ అప్ చార్జీలు వసూలు చేయడంతో విద్యుత్తు బిల్లులు ఇంతకుముందు 400 నుండి 500 వచ్చే కుటుంబాలకు ఇప్పుడు కనీసం వెయ్యి రూపాయలు రావడం జరుగుతుందని ఇది పేద ప్రజల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు మొదటి దశలో ప్రభుత్వ కార్యాలయాలు,వాణిజ్య సముదాయాల్లో బిగించడం జరిగిందని ఇక తరువాత గృహ వినియోగదారులపై కూడా అమలు చేయనున్నారని సత్తి తెలిపారు. స్మార్ట్ మీటర్ల వలన ఇకనుంచి ప్రీ పెయిడ్ విధానం మొదలుకానుందని (సెల్ ఫోన్ లో ముందుగా రీఛార్జ్ చేసుకున్న విధంగా రీచార్జ్ చేసుకుంటేనే విద్యుత్తు) అలా చెయ్యకపోతే విద్యుత్తు సరఫరా ఆగిపోతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి వివరించారు. అదేవిధంగా పిక్ అవర్స్ ఉదయం 6 నుండి 10 వరకు సాయంత్రం 6 నుండి 10 గంటల వరకు ఎక్కువ చార్జీలు వసూలు చేయనున్నారని ఆయన చెప్పారు. ప్రజలు విద్యుత్ ఎక్కువగా వినియోగించే సమయాల్లో ఎక్కువ బిల్లు వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టడం వలన ప్రజలపై మరింత భారం పడనుందని మాజీ ఎమ్మెల్యే సత్తి అన్నారు. ఇక స్మార్ట్ మీటర్ల ఖర్చు విషయానికి వస్తే వాణిజ్య సముదాయాలకు సుమారు రూ.17 వేలు, గృహ వినియోగదారులపై రూ.7 వేలు అదనపు ఖర్చు పడనుందని తెలిపారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించిన కూటమి నేతలు అదే రూపంలో ప్రజలపై పెను భారం మోపడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎమ్మెల్యే సత్తి సూటిగా ప్రశ్నించారు.

# ఘనంగా శివనగర్ ఉర్సు ఉత్సవాలు






**జిన్నారం:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో హాజ్రాత్ సయ్యద్ కాశిమ్ షా ఉర్సు ఉత్సవలలో ముఖ్య అతిధిగా పాల్గొన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారు మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మతాలకతీతంగా ప్రతి ఏడాది శివనగర్ గ్రామంలో హిందూ ముస్లింలు కలిసి పండగ వాతావరణం చేసుకునే ఈ ఉర్సు ఉత్సవాలు గ్రామానికి కాకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. శివనగర్ గ్రామంలో హిందూ ముస్లిం అన్నదమ్ముల్లాగా కలిసి చేదోడు వాదోడుగా కష్టసుఖాల్లో పాలుపంచుకొని నివసిస్తున్నారని ఏ ఒక్కరికి ఆపద వచ్చిన అందరు మన కుటుంబ సభ్యులే అని ఒకరికొకరు సహాయ సహకారాలు చేసుకోవడం అందరికీ ఆదర్శంగా నిలవడం గొప్ప విశేషమని మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ దర్గాకు మంచి విశిష్టత ఉందని కోరిన కోరికలు నెరవేరుతాయి అని తెలిపారు రాబోయే రోజుల్లో ఈ ఉర్సు ఉత్సవాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. అనంతరం మాజీ ఎంపీ రవీందర్ గౌడ్ గారికి విచ్చేసిన అతిధులకు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోషి మహేష్ మాజీ సర్పంచ్ పూజారి రాజు సీఐ నయుముద్దీన్ సార్ ఎస్సై నాగలక్ష్మి మేడం కాంగ్రెస్ సీనియర్ నాయకులు విర్నాల సత్యనారాయణ మహేష్ గౌడ్ ఉట్ల ఉపసర్పంచ్ జింకల రవి యనగండ్ల నరేందర్ గౌడ్ మహేందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు వివిధ గ్రామాలనుండి వచ్చిన ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు

# మదర్సాలలో రాష్ట్రేతరులకు ఏమి పని

- సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్
- పిచ్చివాళ్ల పేరిట ఆలయాల ధ్వంసానికి కుట్రలని ఆరోపణ
- రుద్రారం ఆలయాన్ని పరిశీలించిన రఘునందన్ రావు





రాష్ట్రంలోని మదర్సాలలో వందల సంఖ్యలో ఇతర రాష్ట్రాల వారు వచ్చి నెలల తరబడి ఎందుకు ఉంటున్నారు,అక్కడ ఎలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు అనే విషయాలపై సమగ్ర విచారణ జరపాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.పటాన్చెరు మండలం రుద్రారంలోని హనుమాన్ ఆలయంలో విగ్రహాల ధ్వంసం ఘటన పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆలయాన్ని సందర్శించి గ్రామస్తులు,పోలీసులతో మాట్లాడిన ఆయన రుద్రారం ఆలయం ధ్వంసం చేసిన వ్యక్తి పిచ్చివాడంటూ పేర్కొనడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇతర రాష్ట్రాల నుంచి పిచ్చివాళ్ళు వచ్చి కేవలం హిందూ ఆలయాలపై మాత్రమే ఎందుకు దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు.సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి,సదాశివపేట,రుద్రారం ఆలయాల్లో దాడులు చేసింది పిచ్చివాళ్లు అనిచెప్పి చేతులు దులుపుకోవడం సరికాదని,కేవలం హిందూ ఆలయాలనే లక్ష్యంగా చేసుకున్న ఈ పిచ్చి వెనక కుట్రకోణం ఉందని ఆరోపించారు.పిచ్చివాళ్లకు సీసీ కెమెరాలు తొలగించి దాడులు చేయాలని అవగాహన ఉండడం ఏమిటని ప్రశ్నించారు.ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్నదని,హిందువుల సహనం నశించకముందే సమగ్ర విచారణ జరపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సికింద్రాబాద్,సదాశివపేట,జిన్నారం,రుద్రారం సంఘటనల్లో రాష్ట్రేతరులే దాడులకు పాల్పడ్డారని,అలాంటప్పుడు ఇక్కడి మారుమూల గ్రామాల్లో ఉన్న మదర్సాలలో సైతం ఇతర రాష్ట్రాల వారు వచ్చి ఎందుకు ఉంటున్నారు,నెలల తరబడి ఏమిచేస్తున్నారో ఎందుకు విచారించరని పోలీసు అధికారులను ప్రశ్నించారు.నర్సాపూర్ నియోజకవర్గం లోని గోమారం లాంటి చిన్న గ్రామాల్లోని మదర్సాలలో సైతం ఇతర రాష్ట్రాల వారు వచ్చి ఉంటున్నారని,దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఈ అంశం పై మెదక్ ఎస్పీ కి ఫిర్యాదు చేశామని తెలిపారు.రుద్రారం సంఘటన పై సమగ్ర విచారణ జరపాలని కోరారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేదంటే హిందువుల ఓపిక నశించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



శనివారం,
12 జులై 2025

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# సంక్షేమం, అభివృద్ధి పథంలో అనపర్తి నియోజకవర్గం: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో నియోజకవర్గంలో సంక్షేమం కోసం రూ.314 కోట్లు, అభివృద్ధి పనులకు 160 కోట్లు మంజూరు కావడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో రైల్వే శాఖ ద్వారా పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడం జరిగిందని ముఖ్యంగా అనపర్తి రైల్వే స్టేషన్ అమృత భారత్ పథకం కింద రూ.30 కోట్లతో నిర్మాణం జరుగుతుందని, అనపర్తి శివారు కొత్తూరు దగ్గర, లక్ష్మీ నరసాపురం కాపవరం,ఇళ్ళపల్లి వద్ద ఫ్లై ఓవర్లు కి కూడా నిధులు మంజూరు దశలో ఉన్నాయని ఇప్పటికే కొత్తూరు వద్ద ఫ్లై ఓవర్ కి టెండర్ పిలవడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం ఎంత జరిగింది అనే వివరాలను ప్రజానీకానికి తెలియజేయవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు.



ముఖ్యంగా ఆర్ అండ్ బి రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితుల్లో గుంతల రహిత రహదారులుగా చేయడం జరిగిందని కొన్నిచోట్ల రహదారుల నిర్మాణం పూర్తి చేయడం కూడా జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు. అదేవిధంగా 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్న 22 ఎకరాల భూమిని ఆ జాబితా నుంచి తొలగించడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. అన్ని విధాలుగా అన్ని శాఖల నుండి నిధులు మంజూరు చేయించి అనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సీనియర్ నేతలు సిరసపల్లి నాగేశ్వరరావు, కర్రి వెంకటరామారెడ్డి, నల్లమిల్లి శేషారత్నం, సత్తి దేవదాన రెడ్డి,రావాడ నాగు, ఎన్ ఆర్ కె ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

**మానకొండూర్,జూలై11:**పచ్చదనంతోనే పర్యావరణాన్ని పరిరక్షించడం సాధ్యపడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ట్యాంక్ బండ్(చెరువు గట్టు), మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తనాజీ వాకడేతో కలిసి ఆయన మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతున్నదని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడకుండా విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారానే కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ప్రకృతి రక్షణతోనే మానవాళికి మనుగడ అని, వీటి పరిరక్షణ ప్రజల జీవన విధానం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, అటవీశాఖ రేంజర్ బుర్ర లత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి,ఎంపీవో శ్రీధర్, ఉప తహసీల్దార్ టి.సమ్మయ్య, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ప్రీతి,మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,










ద్వావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నరేశ్, బండి మల్లేశం,రేమిడి తిరుపతి, కోంద్ర సురేష్, ఎండీ ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, చెలిగంటి సంపత్, కనకం కుమార్, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో కౌశిక్ రెడ్డి జాప్యం: ప్రణవ్ ఆరోపణ







**హుజురాబాద్,జూలై11:** హుజురాబాద్ నియోజకవర్గంలో సీఎంఆర్ ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి), కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జాప్యం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం కేసీఆర్ శిష్యరికమేనా అని ఆయన ప్రశ్నిం చారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని చేసి చూపించిందని అన్నారు. హుజురా బాద్ నియోజకవర్గంలో సుమారు 150 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించనున్నామని, ఇప్పటికే హుజురాబాద్ మండలంలో రూ. 16 లక్షలకు పైగా విలువైన 39 చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కేబినెట్‌లో ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.**కౌశిక్ రెడ్డి తీరుపై విమర్శలు:** కౌశిక్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కమలాపూర్ మండలంలో గడువు ముగిసిన కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారని ప్రణవ్ ఆరోపించారు. ఏడు నెలల క్రితం ప్రభుత్వం అందించిన చెక్కులను ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. చెక్కుల విషయంలో ఇతర నియోజకవర్గాల్లో లేని సమస్య కౌశిక్ రెడ్డికి ఎందుకు వస్తుందని నిలదీశారు. అంతలా ఇబ్బంది ఉంటే కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేస్తారని అన్నారు. సోషల్ మీడియాలో రీల్స్ చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై కౌశిక్ రెడ్డికి లేదని ప్రణవ్ విమర్శించారు.**ఇందిరమ్మ ఇళ్లు, అభివృద్ధి హామీలు:** హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశామని, దఫాలవారీగా అందరికీ ఇళ్లు కేటాయిస్తామని ప్రణవ్ హామీ ఇచ్చారు. సాంకేతిక కారణాల వల్ల ఆగిన ఇళ్లను కూడా అందజేస్తామ ని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి త్వరలో లబ్ధిదారులకు అందిస్తామ ని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని బీఆర్ఎస్, ఇప్పుడు ధర్నాలు చేయడం ప్రజలు నవ్వు కునే విషయమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో సుమారు 3500 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు.**కౌశిక్ రెడ్డి నేర చరిత్రపై ప్రణవ్ వ్యాఖ్యలు:** కౌశిక్ రెడ్డిపై కావాలనే కేసులు పెట్టలేదని, ఆయన చేసిన దౌర్జన్యాలు, నడవడిక సరిగా లేకపోవడం వల్లనే కేసులు నమోదయ్యాయని ప్రణవ్ అన్నారు. “నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారు. ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా?” అని ప్రణవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి బీఆర్ఎస్ వరకు కౌశిక్ రెడ్డి ఆగడాలపై ఎన్నో కేసులు నమోదయ్యాయని, కౌశిక్ రెడ్డి చరిత్ర మొత్తం కేసులమయమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఎమ్మెల్యే తన పద్ధతి మార్చుకోకుంటే గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులకు ప్రణవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.**ఇల్లంతకుంటలో చెక్కుల పంపిణీ:** ఇల్లంతకుంట మండల కేంద్రంలో 17 మంది లబ్ధిదారులకు రూ. 7 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను వొడితల ప్రణవ్ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని, అర్హులైన అందరికీ ఆదర్శమైన ప్రజాపాలన అందిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

### పరామర్శించేందుకు “నేడు”అనపర్తి రానున్న వైసిపి నేతలు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**ఇటీవల అనపర్తి మండలం దుప్పలపూడిలో తెలుగుదేశం పార్టీ నేత చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన ఎస్సి మహిళను పరామర్శించేందుకు మాజీమంత్రి, తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షత జక్కంపూడి రాజా, మాజీ హోంమంత్రి తానేటి వనిత, రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి శ్రీనివాస్, నిడదవోలు గోపాలపురం మాజీ ఎమ్మెల్యేలు శ్రీనివాస నాయుడు, తలారి వెంకటరావు రానున్నారని అనపర్తి నియోజకవర్గ ప్రతి సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు (శనివారం) అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పార్టీకి సంబంధించిన నేతలు విచ్చేసి బాధితులను పరామర్శించి అనంతరం మీడియాతో మాట్లాడనున్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి తెలిపారు. అనంతరం అనపర్తి మండలం దుప్పలపూడిలో బాలికలకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొనడం జరుగుతుందని ఆ గ్రామ వైసిపి నేత వల్లభశెట్టి రామ్ సతీష్ తెలిపారు.

### జి.హెచ్.ఎం.సి. ఆఫీసుల్లోకి బోగస్ రిపోర్టర్లకు నో ఎంట్రీ: మేయర్



**హైదరాబాద్,జూలై11:** జి.హెచ్.ఎం.సి. కార్యాలయాల్లోకి మీడియా ప్రవేశంపై స్టాండింగ్ కమిటీ తీర్మా నం మీద వస్తున్న వార్తలపై మేయర్ విజయలక్ష్మి స్పష్టతనిచ్చారు. మీడియా స్వేచ్ఛను అడ్డుకోవడం తమ ఉద్దేశ్యం కాదని, కేవలం బోగస్ విలేకరుల బెడద తగ్గించడమే లక్ష్యమన్నారు. కొందరు నకిలీ రిపోర్టర్లు అధికారులు, బిల్డర్లు, ప్రజలను బ్లాక్మెయిల్ చేసి డబ్బులు దండుకుంటున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని స్టాండింగ్ కమిటీ సభ్యులు కోరారని మేయర్ వివరించారు.

### హన్మకొండ కలెక్టర్‌ను కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ..

**కమలాపూర్జూలై11:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ (RTI Sadhana Committee) హన్మకొండ జిల్లా నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ షేబారిష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్ ప్రజల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించా రు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లక్ష్యాలను, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా తమ కమిటీ ఎలా పనిచేస్తుందో కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం విజయ్, హన్మకొండ జిల్లా సెక్రటరీ కొంగంటి రాజ్‌కుమార్, హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను సదానందం, కమలాపూర్ మండలం అధ్యక్షులు కోవరాజు సాగర్, పెనుకుల మోహన్, నరేష్, మహమ్మద్ గౌస్ ఖాన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిలపై డ్రోన్ కెమెరాలతో శక్తి టీమ్‌ల నిఘా

**● మహిళల భద్రతకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న శక్తి టీములు**




**కడప జులై 11:-** నగరంలోని కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. శుక్రవారం ఉదయం శక్తి టీముల ఆధ్వర్యంలో ఆయా కళాశాలలు, పాఠశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. మహిళలను వేధించే ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. మహిళల భద్రత మరియు శాంతి భద్రతలను కాపాడేందుకు కడప జిల్లా పోలీసులు నిరంతరం విజిలెంట్‌గా వ్యవహరిస్తున్నారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీనివాసులు, ఎ.హెచ్.టి.యు ఎస్.ఐ శాంతమ్మ, ‘శక్తి’ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నపిల్లల ముందు అబద్ధాల సందేశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**ప్రొద్దుటూరు జులై 11:-** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నపిల్లల ముందు అబద్ధాలు మాట్లాడడం వారికి అబద్ధాల సందేశాన్ని ఇచ్చాడని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి విమర్శించాడు. శుక్రవారం ఆయన హైదరాబాద్ లోని ఆయన నివాసం నుండి విలేఖరులతో వీడియో సందేశం ద్వారా మాట్లాడారు. గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మెగా పెరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం ఆయన కుమారుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుండి పుట్టినదని పేర్కొన్నారని, కానీ అది 2019 ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆలోచన నుండి పుట్టి, గత ప్రభుత్వంలో అమలైన పథకమని వివరించారు. చివరికి విద్యాలయం లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసత్యాలు పలకడం సరి కాదన్నారు. ప్రజా సేవ చేసి, ప్రజల కోసం నూతన పథకాలు ఆలోచించి నిష్పక్షపాతంగా అమలు చేస్తే గొప్ప నాయకుడవుతాడే కానీ, ఈ విధంగా ప్రక్క వారి ఆలోచనలను ఆపాదించుకుంటే కారని స్పష్టం చేశారు. ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట వేశామని గుర్తు చేశారు.

# సానిపాయి గ్రామ పంచాయతీని కార్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో జవహర్ బాబు




**రాయచోటి జులై 11 :-** వీరబల్లి మండలంలోని సానిపాయి గ్రామపంచాయతీ కార్యాలయమును ఆకస్మికంగా వీరబల్లి ఎంపీడీవో జవహర్ బాబు తనిఖీ చేశారు . కార్యాలయంలో ఎటువంటి సిబ్బంది లేకపోవడంతో ఆశ్చర్యపోయిన ఎంపీడీవో. తమ సమస్యలపై గ్రామ సచివాలయం కి వచ్చిన ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని ప్రజల ఇచ్చిన అర్జీలను స్వీకరించి త్వరలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని అర్జీదారులకు ఎంపీడీవో జోహార్ బాబు తెలిపారు . గత రెండు రోజులుగా సానిపాయి గ్రామపంచాయతీలో ఎటువంటి సిబ్బంది లేకపోవడం ఆశ్చర్యం వేస్తుందని ఎంపీడీవో తెలిపారు.

# జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రపంచ జనాభా దినోత్సవం



**ప్రొద్దుటూరు జులై 11:-** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో అవగాహనా ర్యాలీ మరియు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం జూలై 11 న జరుపుకునే వార్షిక కార్యక్రమం అని, ఇది ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుందని, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం మరియు మానవ హక్కులు వంటి వివిధ జనాభా సమస్యలపై ప్రజల అవగాహన పెంచడం ప్రపంచ జనాభా దినోత్సవం లక్ష్యం అని, జనాభా పెరుగుదల వలన కలిగే ఆర్థిక మరియు వనరుల కష్టాలు నష్టాలను గురించి తెలియచేస్తూ ఆడపిల్లలకు సరైన వయస్సులో పెళ్లి చేయాలనీ ఆడపిల్ల తల్లి కావడానికి శారీరికంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే తల్లి కావాలని కోరుకోవాలని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యముగా ఉంటారని, మరి చిన్న వయసులో వివాహం చేయటం చట్టరిత్యా నేరమని, ఆడపిల్ల తల్లిదండ్రులు చిన్న వయసులోనే పెళ్లి చేయకూడదని, బాల్య వివాహాల వలన కలిగే కష్టాలు నష్టాలను గురించి వివరిస్తూ ఆడపిల్ల మానసికముగా శారీరకంగా ఆరోగ్యకరంగా భాగున్నప్పుడే బిడ్డకు మంచి జన్మనిస్తుంది అని, ప్రతి తల్లి బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమ పాటించాలని మరియు మొదటి బిడ్డ బడికి పోయాక రెండో బిడ్డ రావాలి ఒడికి అని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యం ఉంటారని, ప్రపంచంలో బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు అరికట్టాలని బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా కలిగే దుష్పరిణామాలను తల్లిదండ్రులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.లఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా4 మౌనిక, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, శోభారాణి, సూపర్ వైజర్ జయమ్మ, సి ఓ లు సుబ్బారెడ్డి, శ్రీదేవి, నాగజ్యోతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనే లక్ష్యంగా కఠిన చర్యలు తీసుకోవాలి

**● నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్**




**కడప టౌన్ జులై 11:-** జిల్లాలో గంజాయి నిర్మూలనకు పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ జిల్లా ను గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాల రహితంగా చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గంజాయి సేవించే అవకాశం ఉన్న శివారు ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఆచూకీ కనుగొని వారి కుటుంబసభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళలు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. సమస్యను సావధానంగా విని విచారించి పరిష్కరించాలని ఆదేశించారు. వైన్ షాపులవద్ద నిబంధలకు విరుద్దంగా అనధికారిక పర్మిట్ రూమ్ లలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్.పి తెలిపారు.జిల్లాలోని పట్టణాల్లో ట్రాఫిక్ క్రమబద్దీకరణపై దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు.ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్ విస్తృతంగా నిర్వహించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ‘పల్లె నిద్ర’ కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్.పి సూచించారు.పెండింగ్ లో ఉన్న పలు కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధాబాలు, హెూటళ్లు, లాడ్జిలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలూ, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**● ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి జులై 11:-** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం అయన రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు,ప్రజలు ఇచ్చిన అర్జీలు స్వీకరించి,వారి సమస్యలకు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వంలో ఎన్నో రకాల సమస్యలతో ప్రజలు అల్లాడుతుండేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాలతో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు తాసిల్దార్ కార్యాలయాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం విషయంలో కూడా వెనుకడుగు వేయడం లేదన్నారు.ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల ఇస్తున్న అర్జీలను పరిశీలించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల ద్వారా సత్వర పరిష్కార మార్గాలను చూపిస్తున్నామని మంత్రి మండిపల్లి తెలిపారు.**రెవిన్యూ శాఖలో ఉండే సమస్యలను త్వరగా పరిష్కరించాలి**రెవెన్యూ శాఖలో ఉండే సమస్యలను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు.శుక్రవారం అయన రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్ తో పాటు పలు మండలాల తహసిల్దారులతో సమావేశం నిర్వహించి ప్రజల నుండి వస్తున్న రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు.అలాగే ప్రజల నుండి వచ్చే రెవెన్యూ సంస్థలను పరిష్కరించడంతోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేయాలని చెప్పారు.రెవెన్యూ సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను సూచించారు.

# మైనర్లకు వాహనాలు ఇచ్చినా, వారు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

**● మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై చర్యలు**




**కర్నూలు జులై 11:-** జిల్లాలో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ వారి వాహనాలకే కాక పక్కవారి వాహనాలకు సైతం ప్రమాదాలు తెచ్చిపెడుతున్న మైనర్ల పై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు.18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై మరియు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి వారికి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేయడం జరుగుతుందన్నారు. మరలా ఇలాగే వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేలు జరిమానా విధిచడం జరుగుతుందన్నారు. మరోసారి వాహనం నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరలా మరలా అదే విధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాక లైసెన్స్ ను జీవితాంతం రద్దు చేయడం జరుగుతుందన్నారు. మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలనే, ప్రజలందరూ జిల్లా పోలీసు వారికి సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. గత 6 నెలలో జనవరి 171 కేసులు , జరిమానా రూ. 91,485. ఫిబ్రవరి 398 కేసులు , జరిమానా రూ. 2,12,930. మార్చి 13 కేసులు, రూ. 65,455. ఏప్రిల్ 9 కేసులు రూ. 45,315, మే 30 కేసులు , రూ. 1,51050. జూన్ 19 కేసులు రూ. 95,665 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

# పురమిత్ర యాప్ ద్వారా ఇంటివద్దే మున్సిపల్ సేవలు పొందండి

**● ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించండి: కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి జులై 11:-** మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పురమిత్ర యాప్ ద్వారా మీ ఇంటివద్దే సేవలు పొందవచ్చునని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కు ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. శుక్రవారం నగరంలోని తిరుమల రెడ్డి నగర్ వార్డుల్లో ఇంటింటి సర్వే ను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నివసిస్తున్న వారి స్థితి గతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. పేదరికంలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తగు సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. సిబ్బంది త్వరగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం రూపొందించిన పురమిత్ర యాప్ ను ప్రజలందరూ డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. ఈ యాప్ ద్వారా మీరు ఇంటినుండే అని ఇచ్చే పిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## సింహాద్రిపురంలో సుపరిపాలనలో
# తొలి అడుగు కార్యక్రమం

### - పాల్గొన్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి




**సింహాద్రిపురం జులై 11:-** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో స్థానిక సింహాద్రిపురం మండల కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి బిటెక్ రవి పాల్గొన్నారు.సింహాద్రిపురం మండల కేంద్రం లో ఇస్లాంపురం వీధిలో ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పుప్పాల శ్రీధర్ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్వీ పశు వైద్య కళాశాలలో ప్లాస్టిక్ బాటిల్ సేకరణ కార్యక్రమం




**ప్రొద్దుటూరు జులై 11:-**మండలంలోని గోపవరం పంచాయతీ పరిధిలో వున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాస్టిక్ బాటిల్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిశుభ్రతను మెరుగుపరచడం, మలినాలను తగ్గించడం, పునఃప్రయోగానికి ప్రోత్సాహం ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇది శుద్ధమైన మరియు హరిత భవిష్యత్తు దిశగా అడుగులు వేయడంలో ఒక ముఖ్యమైన ప్రయత్నం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇందిర పాల్గొన్నారు.

## గాయత్రి అమ్మవారికి శాకంబరీ అలంకరణ



**ప్రొద్దుటూరు జులై 11:-** ఆషాడమాసం సందర్భంగా స్థానిక వసంత పేట రామేశ్వరం రోడ్ లోని శ్రీ యోగి వేమన గాయత్రి దేవి మందిరంలో శుక్రవారం శ్రీ గాయత్రి అమ్మవారికి శాకంబరీ అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నారాయణమ్మ కూరగాయలు, ఆకు కూరలు, పండ్లతో ప్రత్యేకంగా శాకంబరీ అలంకారం నిర్వహించడంతో పాటు 108 సార్లు గాయత్రి మంత్రం భక్తులతో జపించి, పూజ నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీగా గిడ్డెమ్ కృష్ణవేణి రెడ్డి



**కడప జులై 11:-** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీగా గిడ్డెం. కృష్ణవేణి రెడ్డి ని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి నియమిస్తూ వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ గా కడప జిల్లాకు చెందిన గిడ్డెం.కృష్ణవేణి రెడ్డిని నియమించారని తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. నామీద నమ్మకంతో స్టేట్ జాయింట్ సెక్రెటరీ గా నియమించినందుకు జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ ఎన్నికల్లో గెలుపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి ఎంపీ అవినాష్ రెడ్డికి మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషకు మేయర్ సురేష్ బాబు లకు మిగతా అనుబంధ సంఘాల నాయకులకు నాయకురాలకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు: జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



**కడప టౌన్ జులై 11:-** ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొంది ంచిన ఒక బుల్లెట్ వాహనం, 15 - అపాచి ఆర్.టి.ఆర్ ద్విచక్ర వాహనా లను శు క్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆఫీసు మంగళగిరి నుండి వచ్చిన ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. జిల్లాలోని కడప ట్రాఫిక్ పియస్ కి 7 , ప్రొద్దుటూరు ట్రాఫిక్ పియస్ కి 4 , పులివెందుల ట్రాఫిక్ పి.ఎస్ కు 2, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు కు ఒకొక్కటి చొప్పున నూతన వాహనాలు కేటాయిస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని భావిస్తున్నామన్నారు.ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినప్పుడు ఈవాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర రావు, పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.పురుషోత్తం రాజు, ఆర్.ఐ లు వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, కడప ట్రాఫిక్ సి.ఐ జావీద్, ప్రొద్దుటూరు ట్రాఫిక్ సి.ఐ దేవకిరణ్, కడప కమాండ్ కంట్రోల్ సి.ఐ వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు




**పాలకొల్లు జులై 11:-** శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల నందు ఈగల్ క్లబ్, రసాయనశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1 , 2, మరియు పాలకొల్లు పట్టణ CI వారి సంయుక్త ఆధ్వర్యంలోఓ యువతా మేలుకో కార్యక్రమం నిర్వహిం చబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇనస్పెక్టర్ పృధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మాదకద్రవ్యాలు, గంజాయి, సిగరెట్ పొగాకు వాడటం వల్ల కలిగే నష్టాలు, మత్తు పదార్థాల అమ్మకం, వాటి రవాణా చేసే వారికి విధించే చట్టపరమైన శిక్షలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ యువత వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు .యువత ఇటువంటి హానికరమైన, సంఘ విద్రోహకరమైన విషయాల పట్ల జాగ్రత్త వహించి మిగిలిన వారికి అవగాహన కలిగిస్తూ చెడువ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడితే వారి భవిష్యత్‌తో పాటు దేశ భవిష్యత్ నాశనమవుతుందని అన్నారు.అనంతరం యడవల్లి బ్రదర్స్ వారిచే కళాజాత ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాలకొల్లు పట్టణ పోలీసు సిబ్బంది ప్రసంగిస్తూ మాదకద్ర వ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పట్టణ ఏ ఎస్ ఐ, ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్ ఏ. వంశీ, రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ వి. యామిని, యూనిట్ 1 , 2 ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి. విజయలక్ష్మి, డాక్టర్ ఎమ్. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ టి. కృష్ణ, కోఆర్డినేటర్ శ్రీ కె. భద్రాచలం, డిసిప్లిన్ కమిటీ కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట స్వామి, ఇతర పోలీసు సిబ్బంది, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు 250 స్కూల్ బ్యాగుల పంపిణీ



**పీలేరు :** కలకడ మండలం, కోన గ్రామంలో ,బంగారు పల్లి, గంగిరెడ్డి గారి పల్లి లో ప్రాథమిక పాఠశాలల్లో అంగన్వాడీ స్కూళ్లలో సుమారు 250 మందికి విద్యార్థిని ,విద్యార్థులకు స్కూల్ బ్యాగులను చేనేత కార్మిక చెంగల శివశంకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూళ్లలో విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా చెంగల శివశంకర్ విద్యార్థులకు ఉచితంగా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనయ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల తెలుగు రైతు అధ్యక్షులు ఎం వి బాబు నాయుడు, చేనేత కార్మికులు గుదిటి గురుస్వామి బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం




**తొండూరు జులై 11:-** మండల పరిధిలోని తొండూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన , ప్రణాళిక ఉంటే జనాభా ఒక వరం, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు , బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం. సాంకేతిక వినియోగం ద్వారా జనాభాను అభివృద్ధికి కొరకు ఉపయోగిద్దాం లాంటి నినాదాలతో హై స్కూల్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు నుండి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో దేశాలు రెండుగా విడిపోయాయి, జనాభా పెరుగుచున్న దేశాలు, జనాభా తగ్గుచున్న దేశాలు అని రెండు గా విడిపోయాయి. భారత దేశంలో కూడా ఉత్తరాదిన బీహార్,మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్,రాజస్థాన్ లాంటి జనాభా కర్ణాటక లాంటి రాష్ట్రాలు జనాభాను సాంకేతి ద్వారా అభివృద్ధికి ఉపయోగించుకోవాలని. సింగపూర్ లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకోవాలని వారు తెలిపారు. భారత దేశ జనాభా లో 35 సంవత్సరాల వయస్సు కల్గిన యువత 65 శాతం ఉన్నదని పారిశ్రామిక , ఆర్థికపురోగాభి వృద్ధికి తోడ్పడుతుందని . గ్రామీణ , పట్టణ తేడాలను రూపు మాపి, పెరుగుచున్న జనాభాను అభివృద్ధి వైపు పురోగమించాలని ఆయన తెలిపారు. మానవహారం ద్వారా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు, వ్యాయామఉపాద్యాయుడు సూరి, ఆరోగ్య కార్యకర్తలు సతీష్, నాగరత్నమ్మ, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాలకు తొత్తుగా మారిన విద్యాశాఖ

### ● పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న




**కడప రూరల్ జులై 11:-** కడప అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖ మరియు ఇంటర్ బోర్డు అధికారులు పూర్తిగా వైఫల్యం చెంది యాజమాన్యాలకు తోత్తుగా మారారని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు. పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎన్.నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా విచ్చలవిడిగా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న విద్యార్థి యువజన సంఘాలు అనేక సార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ కూడా ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించలేదన్నారు. కడప డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, కడప ఎంఈఓ గంగిరెడ్డి, ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రిలు అత్యంత అవినీతికి కార్పొరేట్ ప్రవేట్ మరియు ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారారని ఇది తెలిసిన పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ వారికి కొమ్ముకాస్తున్నారన్నారు. అదేవిధంగా ఇంటర్ ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అత్యంత అవినీతికి పాల్పడుతున్నారన్నారు అందుకు నిదర్శనమే,జిల్లాలో కార్పొరేట్ మరియు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఎంసెట్, ఐఐటి, జేఈఈ,మెయిన్స్,నీట్ పేర్లతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ మరియు సొంతంగా ప్రైవేట్ వసతి గృహాల ఏర్పాటు విచ్చలవిడిగా దోపిడికి గురి చేస్తున్నారన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి జిల్లాలో ఉన్న గుర్తింపు లేని పాఠశాలలు జూనియర్ కళాశాలలు పేర్లు ప్రకటించే విధంగా విద్యాశాఖ మరియు ఇంటర్ బోర్డు అధికారులకు జారీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకుడు మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం



**కూకట్పల్లి జులై 11:** -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చనిపోయిన వారి ఇళ్ళకి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జన సమూహం మధ్యలో ఉన్న కల్లు కాంపౌండ్లను మూసివేయాలి అని అదేవిధంగా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున 20 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఈ ఘటనకు కారకులైనటువంటి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం కల్తీ కల్లు ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టడంలో అలసత్వం వహించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఆ కాంపౌండ్స్ ను నడిపిస్తుండడంతో వాటిపై చర్యలు తీసుకోవడం లేదని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఘటన జరిగిన వెంటనే కల్లు కాంపౌండ్స్ అధికారులు తెలుపుతున్న తానే స్వయంగా కాంపౌండ్లోకి వెళ్ళామని ఎక్కడ సీజ్ చేశారో చూపించాలని ప్రశ్నించారు. ఇద్దరు మంత్రులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడమే తప్ప అండగా నిలవలేదని విమర్శించారు. నిమ్స్ ఆస్పత్రికి అంబులెన్స్ లో బాధితులను తీసుకొని వెళితే వారు చేర్పించుకోక అటు ఇటు తిప్పడంతోనే పలువురు చనిపోయినట్లు ఆయన వెల్లడించారు. బాధితులకు న్యాయం చేయకపోతే కుటుంబాలతో కలిసి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేలా కార్యక్రమాలను చేపడతామని అన్నారు. మాజీ కార్పొరేటర్ రంగా రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, సింగం శ్రీకాంత్, ఖలీమ్, వెంకటేష్ యాదవ్, షరీఫ్, నరసింగ రావు, శ్రీనివాస్, ఖదీర్ సుధాకర్ రెడ్డి, బాలరాజ్ , లక్ష్మమం , శివ సాగర్, జనార్దన్ రావు , నాగేశ్వర్ రావు, రాజు, నాగభూషణం , కళ్యాణ్ , శంకర్ గౌడ్ , రాములు గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ , మ హేందర్ రెడ్డి , వెంకటేశ్వర్ రావు , నర్సింహా , విష్ణు , లక్ష్మి , శ్యామల, సరస్వతి , నర్సమ్మ పాల్గొన్నారు.

## సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్లుంది చంద్రబాబు పాలన

### ● మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష

**కడప జులై 11:-** కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో మీడియాసమావేశంలోమాజీఉపముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్ భాష రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై తీవ్రస్థాయిలోమండిపడ్డారు.సొమ్ము ఒకడిది సోకు ఒకరిది అన్న రీతిలో చంద్రబాబు ప్రవర్తన ఉందన్నారు.పేరెంట్స్ మీటింగ్ లోసీఎంహెూదాలో చంద్రబాబుమొత్తం అబద్ధాలుచెప్పాదన్నారు.తల్లికివందనంపథకం నారా లోకేష్ మైండ్ నుండి వచ్చిన పథకం అని చెప్పడం హాస్యాస్పదమన్నారు.అమ్మ ఒడి పథకం తెస్తా మని 2014 ఎన్నికల ప్రచారం సమ యంలోనే వైఎస్ జగన్ చెప్పారన్నా రు.2019 లో అధికారంలోకివచ్చాక అమ్మఒడి ద్వారా తల్లులకు డబ్బు లు అందించారన్నారు.ఇచిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ దన్నారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకం అయినా గుర్తువస్తుందాఅన్నారు.వెన్నుపోటు రాజకీయాలు,మోసాలు,అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అన్నారు.వైఎస్ జగన్ అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో దర్జాగా చంద్రబాబు పేరెంట్స్ మీటింగ్ పెట్టారన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను వైఎస్ జగన్ అభివృద్ధి చేశార న్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, జయ చంద్రారెడ్డి, బీహెచ్ ఇలియాస్, షఫీ, దాసరి శివ, గౌస్ (చాక్లెట్ ), అలీ అక్బర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరత్నం



**రాయచోటి జూలై 11:-** రాయచోటి మండలం వరిగ గ్రామ పంచాయతీలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరత్నం అకస్మాత్తుగా తనిఖీ చేశారు మాట్లాడుతూ గ్రామాలలో అందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గ్రామాలలో జాబ్ కార్డు కలిగిన కుటుంబాలు వంద రోజులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ ద్వారా పండ్ల మొక్కల పెంపకం అర్హత ఉన్న రైతులు గ్రామాలలో వినియోగించుకొని లబ్ధి పొందేలా చర్యలను తీసుకోవాలని పేర్కొన్నారు . గ్రామాలలో ఎక్కువగా నీటి సంరక్షణ పనులు చేపట్టి భూగర్భ జలాలు పెరిగే విధంగా రైతు పొలాలలో పంట కుంటలు తవ్వుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించేలా చూడాలని తెలిపారు .

## విధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పత్తికొండ జులై 11:-** పట్టణంలో ప్రజలందరూ వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో, ఇన్చార్జిఓ నరసింహులు సూచించారు. శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండలోని పలు వార్డుల్లో ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చెత్తాచెదారాన్ని తడి చెత్త, పొడి చెత్త ను వీధుల్లోకి వచ్చే చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని సూచించారు. వీధుల్లో కాలువలు శుభ్రత, చెత్వ నిల్వలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు



**రాయచోటి జూలై 11:-** గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి, .ఆకే రవికృష్ణ ఉత్తర్వుల మేరకు, అన్నమయ్య జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నమయ్య జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా శుక్రవారం రైల్వే కోడూరు నుండి రాజంపేట మీదుగా వెళ్లే ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైల్ బోగిలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గానీ, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం పోలీసులు, జిల్లా పోలీసులు , రైల్వే ఆర్పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

## మండల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ కోత

**సిరివెళ్ల జూలై 11:** శిరివెల్ల మండలం విద్యుత్ సబ్ వినియోగదారులకు ఈనెల 12వ తేదీన 2వ శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటెన్స్ మరియు 33కె.వి లైన్ లో మరమ్మతులు కారణంగా ఉదయం 8: 30గం నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును. కావున సిరివెల్ల సబ్ స్టేషన్ సంబంధించిన విద్యుత్ వినియోగ దారులు అందరు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించ వలసిందిగా కోరుతున్నాము.

## సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో ఐదు పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**రాయచోటి జులై 11:-** అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కార్యాలయంలో పనిచేసేందుకు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు చైర్మన్,జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో సమగ్ర శిక్ష కార్యాలయంలో సమగ్ర బాలిక శిశువు అభివృద్ధి అధికారి(జిసిడిఓ),సమగ్ర బాలికా శిశు అభివృద్ధి అసిస్టెంట్ అధికారి(ఏజిసిడిఓ) లకు స్కూల్ అసిస్టెంట్ గా ఐదు సంవత్సరాలు,సెకండరీ గ్రేట్ టీచర్ గా 8 సంవత్సరాలు సర్వీస్ కలిగి పీజీ అర్హత కలిగిన మహిళా ఉపాధ్యాయులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.అలాగే సహాయ విద్యాసంబంధమైన అరేవేక్షణ అధికారి(ఏఏఎంఓ,ఉర్దూ) పోస్ట్ కు కూడా అదే అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అలాగే సహాయ ప్రోగ్రాం ఆఫీసర్(ఏపీవో) పోస్ట్ కు కంప్యూటర్ సైన్స్ తో పాటు ఎంసీఏలో పీజీ అర్హత కలిగిన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అంతేగాక అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్(ఏఎస్ఓ) పసుపు కంప్యూటర్ సైన్స్ తో పాటు డిప్లమా,డిగ్రీ అర్హత కలిగిన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని వారు తెలియజేశారు.కావున అర్హత కలిగిన ఉపాధ్యాయులు తమ బయోడేటాతో పాటు విద్యార్హత సర్టిఫికెట్స్ ను దరఖాస్తుకు జత చేసి ఈ నెల 18 వ తేదీ లోగా సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయానికి పంపించాలని సమగ్ర శిక్ష చైర్మన్,జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలియజేశారు.

## ప్రజలు సంతృప్తి చెందేలా వైద్య సేవలు అందించాలి

- వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి టౌన్ జూలై 11:-** ప్రజలు సంతృప్తి చెందేలా వైద్య సేవలు అందించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో హెల్త్ పారామీటర్స్, వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులు, ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలు, తదితర అంశాలపై, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష తదితరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం... దయాబెటిస్, హైపర్ టెన్షన్, మేటర్నల్ హెల్త్, నియోనేటల్ హెల్త్, అభ ఐడి మ్యాపింగ్, తదితర అంశాలలో అన్ని పిహెచ్సిలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనిచేయాలన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా లేదా వంటి అంశాలపై ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్లు ప్రజలతో మానవతా దృక్పథంతో మెలగాలని, తమ సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలని, ప్రజల నుండి సిబ్బంది యొక్క ప్రవర్తనపై అభిప్రాయాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని పీహెచ్సీలలో మెడికల్ అధికారులు ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలిగినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం లేదని వారు తమ ప్రవర్తనను మార్చుకొని ప్రజలతో సఖ్యతగా మెలగాలన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి జిల్లాలో ఉన్న అన్ని పీహెచ్సీలను సందర్శించేలా చూడాలన్నారు. మెడికల్ అధికారులు మరియు సిబ్బందితో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ లక్ష్మీ నరసయ్య, డిపిఎమ్ఓ డాక్టర్ రియాజ్ బేగ్, ప్రోగ్రామ్ అధికారి ఆర్ బి ఎస్ కే డాక్టర్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు మార్కెట్ కమిటీ సభ్యులుగా తుపాకుల పెంచలయ్య

- జనసేనలో క్రియాశీలక పాత్ర



**చిట్వేలి జులై 11:-** రైల్వే కోడూరు నియోజకవర్గ మార్కెట్ కమిటీ సభ్యులుగా చిట్వేలి మండలం గట్టుమీద పల్లెకు చెందిన తుపాకుల పెంచలయ్య ను నియమించారు. ఇటీవల కోడూరు మార్కెట్ యార్డ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ చైర్ పర్సన్ గా కోడూరు మండలం మైసూరు వారి పల్లి కు చెందిన పగడాల వరలక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా కోడూరు మార్కెట్ యార్డ్ కమిటీని సంపూర్ణంగా ఏర్పాటు చేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన తన ఉనికిని చాటుకోవడంలో పెంచలయ్య పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. జనసేన నిర్దేశించిన కార్యక్రమాల లో పాల్గొనడమే కాకుండా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నారు. జనసేన అధినేత ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని చేసిన కార్యక్రమాలతో పాటు పెంచలయ్య వ్యక్తిత్వం అంకిత భావం వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఆయనకు జనసేన పార్టీ నుండి తగిన గుర్తింపును ఇచ్చారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేన జోనల్ నాయకులు జోగినేని మణి, చిట్వేలి జనసేన నాయకులు మాదాసు నరసింహులు తదితరులు జనసేనలో పెంచలయ్య కృషికి ఫలితంగా ఈ పదవి రావడానికి సిఫారసు చేశారు. ఈ సందర్భంగా తుపాకుల పెంచలయ్య మాట్లాడుతూ కూటమిలో క్రియాశీలకంగా ఉన్న జనసేన పార్టీ పటిష్టతతో పాటు రైల్వే కోడూరు మార్కెట్ యార్డు కమిటీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తాతంశెట్టి నాగేంద్ర జోగినేని మణి మాదాసు నరసింహ కూటమిలోని పలువురు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరం సులభ తరం


- మధ్యవర్తిత్వం వారోత్సవాలు




**కర్నూలు జులై 11:-** మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరం సులభ తరం అవుతుంది అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి గారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూలు బార్ అసోసియేషన్ లో న్యాయవాదులకు మధ్యవర్తిత్వం ద్వారా కేసులను ఎలా పరిష్కరించాలో అనే దానిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఈ నెల 10 వ తేది నుండి 16 వ తేది వరకు ఉమ్మడి జిల్లాలలో మధ్యవర్తిత్వంపై అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. రెండవ రోజు భాగంగా కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరిస్తారో తెలియజేశారు. ఈ మీడియేషన్ ప్రక్రియ లో న్యాయవాదుల సహాయ సహకారాలు ఉంటే కేసులు ఎక్కువగా పరిష్కారమైతాయని తెలిపారు. కావున న్యాయవాదులందరూ ఈ మీడియేషన్కు సహకరించి ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, సెక్రటరీ వెంకటేశ్వర్లు మరియు హైకోర్టు బార్ అసోసియేషన్ మెంబర్ రవి గువేరా, మీడియేషన్ శిక్షణ పొందిన న్యాయవాదులు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య గ్రూప్స్ రియల్ ఎస్టేట్ సంస్థల డైరెక్టర్గా లయన్ పటాన్ అక్బర్ ఖాన్

- చందన గార్డెన్స్ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ




**కడప జూలై 11:-** ప్రతిష్టాత్మక రియల్ ఎస్టేట్ సమస్త అయినా శ్రీ సత్య గ్రూప్ నూతన డైరెక్టర్ గా కడప కు చెందిన ప్రముఖ విద్యావేత్త లయన్ పఠాన్ అక్బర్ ఖాన్ ఎంపిక అయినారు. స్థానిక కో-ఆపరేటివ్ కాలనీలోని తమ సొంత ఆఫీసు నందు జరిగిన కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవన సి సత్యనారాయణ శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శాలువా మరియు బొక్కెనులతో సన్మానించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యోగివేమన యూనివర్సిటీ అతి సమీపంలో 20 ఎకరాల స్థలంలో వేసిన శ్రీ చందన గార్డెన్స్ బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమస్త మేనేజింగ్ డైరెక్టర్ భవనాసి సత్యనారాయణ మాట్లాడుతూ లయన్ పటాన్ అక్బర్ ఖాన్ విద్యా రంగంలో వేలాదిమందికి ఎనలేని సేవ చేశారని ఇప్పుడు రియల్ ఎస్టేట్ సంఘంలో ప్రవేశించి. మా సంస్థలో భాగస్వామి కావడం. మా సంస్థకే వన్యతిచ్చింది అని అన్నారు. ఆయనకున్న అపార అనుభవం. క్రమశిక్షణ పట్టుదల సమాజంలో ఆయన కి ఉన్న పరపతి అందరిని కలుపుకుని పోయే స్వభావం సేవ గుణం మా సంస్థను ప్రోగా అభివృద్ధి వైపు పరిగెత్తుంది అని అనడంలో ఎలాంటి సందేహం లేదు. జిల్లాలోని వందలాదిమంది. ఏజెంట్లు ఆయన బాటలో నడుస్తూ సమస్త యొక్క అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.నూతన డైరెక్టర్ గా. నియమితులైన పఠాన్ అక్బర్ ఖాన్ మాట్లాడుతూ ఒక సంస్థ ఎదగాలంటే ఆ సంస్థలో పనిచేసే. సిబ్బందికి క్రమశిక్షణ పట్టుదల నైతిక విలువలు యాజమాన్యం పట్ల కృతజ్ఞతా భావం ఉండాలని. అని అన్నారు. నాపై విశ్వాసం ఉంచి నన్ను డైరెక్టర్గా ఎన్నుకున్నందుకు ఈ సంస్థను. దశదిశల వ్యాపింపజేసి. సమస్త యొక్క ప్రతిష్టను ఇనుమడింప చేసే విధంగా ప్రయత్నిస్తానని అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు. పఠాన్ షరీఫ్ ఖాన్, టిడిపి నగర ఉపాధ్యక్షులు, యువ నాయకులు, పఠాన్ మన్సూర్ అలీ ఖాన్, ఎంఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి, రిటైర్డ్ లెక్చరర్ నర్సారెడ్డి, సాధకలి, రాధాకృష్ణ, సురేంద్రబాబు, మరియు ఏజెంట్లు పాల్గొన్నారు. తదితరులు పాల్గొనడం జరిగింది. పాల్గొని నూతన డైరెక్టర్ గా ఎన్నికైన పఠాన్ అక్బర్ ఖాన్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వేదావతి,గుండ్రేవుల,ఆర్డీఎస్ను ముఖ్యమంత్రి చంద్రబాబు మర్చిపోయారు



**ఆలూరు జూలై11:-** వేదావతి, గుండ్రేవుల,ఆర్డీఎస్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా మర్చిపోయారు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్యలు అన్నారు.శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆలూరు నియోజకవర్గ 12వ మహాసభలు ఆలూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ మహా సభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్యలు హాజరయ్యారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని చెబుతున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని, కేవలం ఆదాని, అంబానీ లకు దేశాన్ని తాకట్టు పెట్టారని అన్నారు.అధికారం లో లేనప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేదావతి,గుండ్రేవుల,ఆర్డీఎస్ కెనాల్ లు గుర్తుకు వస్తాయని అధికారంలోకి వచ్చిన ఇప్పుడు పోలవరం,భానక చర్ల రిజర్వాయర్ లు పేర్లు చెబుతున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టులకు 80 వేల కోట్లు ఖర్చు అవుతుందని ప్రాజెక్టు పూర్తి అయ్యేవరకు 2 లక్షల కోట్లు అవుతుందని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ఒకరి పంచెలు ఒకరు లాక్కుంటున్నారని వారికి ప్రజా సమస్యలు పట్టలేదన్నారు.ఇంచార్జ్ పదవికోసం కొట్టుకుంటున్నారని నాడు మంత్రిగా ఉన్న జయరాం ఆలూరు అభివృద్ధిని మరిచారని అన్నారు. రాష్ట్రంలో ఆలూరు పరిస్థితి ఎమ్మెల్యే గెలిస్తే పార్టీ అధికారంలోకి రాదని దీనివల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు.సిపిఐ రాష్ట్ర మహా సభల్లో వేదావతి,జింకల పార్కు విషయాలపై తీర్మానం చేస్తామని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆర్టీసీ డిపో మేనేజర్ లు బస్సులు నడపమని చెబుతున్నారని దీనిని బట్టి రోడ్లు ఎలా ఉన్నాయో అర్థం అవుతుందని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# అధిక జనాభా అనేక అనర్థాలకు మూలం

**● కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి నూతన అధ్యాయానికి నాంది పలుకుదాం ● వేముల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ శరణ్య**






**వేముల జులై 11:**–అధిక జనాభా అనేక అనర్థాలకు మూలమని,కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి నూతన అధ్యాయానికి నాంది పలుకుదామనీ వేముల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ శరణ్య పేర్కొన్నారు."ప్రపంచ జనాభా దినోత్సవం" సందర్భంగా శుక్రవారం ఉదయం వేముల మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వద్ద డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి ర్యాలీని నిర్వహించారు.అందులో భాగంగా వారు మాట్లాడుతూ...ప్రతీ సంవత్సరం జులై 11వ తేదీన 1990 నుండి 45/216 తీర్మానం ద్వారా,పర్యావరణం,అభివృద్ధికి వారి సంబంధాలతో సహా జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని కొనసాగించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయించింది తెలియజేశారు.అనంతరం డిప్యూటీ ఆరోగ్య వైద్యాధికారి ఉషారాణి మాట్లాడుతూ...2025 సంవత్సరంకు గాను భారత ప్రభుత్వం ఇచ్చిన నినాదం "ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్య కరమైన సమయం మరియు అంతరాలు" అభివృద్ధి చెందిన భారతదేశానికి కొత్త గుర్తింపు కుటుంబ ప్రణాళిక అనేది ప్రతి దంపతులకు గర్వకారణం అన్నారు.అలాగే కుటుంబ సంతోషం మరియు శ్రేయస్సు కొరకు కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటిద్దామని,సరియైన వయస్సులో వివాహం చెయ్యాలని,అందుకు అవగాహన సమావేశాలు,ర్యాలీలు,చర్చలను నిర్వహిస్తూ..ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు.జనాభా స్థిరీకరణ చాలా ముఖ్యమని,ఇందుకొరకు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ అరుణ కుమారి,ఆరోగ్య విద్యాధికారి ఉషారాణి,సూపర్వైజర్స్ విజయలక్ష్మి,రమేష్ మరియు శ్రీనివాసులు,పి.హెచ్.సి సిబ్బంది, ఎం.ఎల్.హెచ్.పి/సి.హెచ్.ఓ.ఎస్ ఆరోగ్య కార్యకర్తలు,ఆశ వర్కర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్స్ పై అవగాహన




**రాయచోటి జులై 11:**–అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో( అటానమస్) ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం కమ్యూనికేషన్ , మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యత మరియు ఆవశ్యకతపై శుక్రవారం నాడు వర్క్ షాప్ నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఏ ఆర్ డి ఓ ఐ టి సొల్యూషన్స్ ఆధ్వర్యంలో,ముఖ్య రిసోర్స్ పర్సన్ గా ఆర్టెక్ ఇన్ఫో, బెంగళూరు సంస్థ హెచ్ఆర్ రిక్రూటర్ జావిద్ ఖాన్ పటాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని మరియు గమ్యాన్ని చేరడానికి అంకిత భావం ,కృషి ,పట్టుదల ధనాత్మక ఆలోచన, ఒత్తిడిని జయించడం మరియు మంచి నడవడికతో అడుగులు వేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధి తో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇంటర్వ్యూ స్కిల్స్ మరియు తరచుగా ఇంటర్వ్యూ సమయంలో ఎదురయ్యే ప్రశ్నలు మరియు వాటికి సమాధానాలు పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ .సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళాశాలలోని డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలు అందుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని కళాశాలలో నిర్వహిస్తున్న ప్రతి అవగాహనా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ వివిధ విభాగాల అధిపతులు ,అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం: గాజులు ఖాదర్ బాషా



**రాయచోటి జులై 11:**–ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం దూదేకుల పల్లెలో నిర్వహించడం జరిగింది ప్రజలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ జేజేలు పలుకుతున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ తో మహిళలు కు వంటింటి కష్టాలు తొలగిపోయాయి అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపుతో వృద్ధులు వితంతువులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారని తెలిపారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అర్హులకు అందరికీ అందివ్వాలని ఎంతో శ్రద్ధతో న్యాయం జరిగేదిశగా వెళుతున్నారని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల హక్కులను కాలరాశి జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని తెలిపారు జగన్ నియంతృత్వంతో రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలయిందని చెప్పారు ప్రతి ఇంటిలో చంద్రబాబు పరిపాలనకు ఆశీస్సులు అందుతున్నాయని దుర్మార్గం పరిపాలన వెళ్ళిపోయిందని ఇప్పుడు ఆనందంగా ఉన్నామని ప్రజల నోటి నుండి వినిపిస్తున్న మాట ఇదే అన్నారు ఈ కార్యక్రమంలో అమావాస్యరెడ్డయ్య క్లస్టర్ రోఫా బలరాం తదితరులు పాల్గొన్నారు


# అనారోగ్యంతో చికిత్స పొందిన బాధితులకు సీఎం సహాయ నిధి

**● చెక్కులను పంపిణీ చేసిన పీలేరు ఎమ్మెల్యే నల్లారి**



**పీలేరు జులై 11 :-** పీలేరు నియోజకవర్గం చెందిన అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రి లో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకుని ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని కొంతమంది సీఎంఆర్ఎఫ్ కింద సహాయం పొందడానికి దరఖాస్తు చేసుకోవడంతో, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 30 లక్షల 13, వేల 719 రూపాయలను 34 మందికి చెక్కులను కలికిరి మండలం ఎమ్మెల్యే స్వగృహం లొ నగిరిపల్లిలో బాధిత బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నల్లారి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యం బారిన పడిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులకు అత్యవసర వైద్యం కోసం ఆలస్యం కాకుండా "లెటర్ ఆఫ్ క్రెడిట్"ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన బాధితులకు వివరించారు..

# ప్రజా సమస్యల పరిష్కారమే "సుపరిపాలన తొలి అడుగు" ఎమ్మెల్యే నల్లారి



**పీలేరు జులై 11 :-** పీలేరు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కార మార్గం చూపించడమే "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పీలేరు పట్టణంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో పీలేరు పట్టణంలోని ముస్లింలు పెద్ద ఎత్తున చేరుకొని ఘన స్వాగతం పలికారు.జండా మాను సమీపంలో ముస్లిం మైనార్టీలు మత పెద్దలు దర్గా ఆవరణలో ప్రజలంతా సంక్షేమంగా సంతోషంగా ఉండాలని దేవుడి దగ్గర దువా చేశారు.అనంతరం జెండా మాను వీధి, కటువకాలవ వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు రాబోయే నాలుగేళ్లలో చేపట్టే పథకాలతో ప్రజలకు వివరిస్తూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో సంచలనమైన సంక్షేమ పథకాలు అందిస్తున్నారని. తెలిపారు ఇంటింటా ఎమ్మెల్యే రాకతో ప్రజలు సమస్యలను అక్కడక్కడ పరిష్కరించడంతో ఆనందం వ్యక్తం చేశారు

# ఓబులవారిపల్లెలో.. పెరిగిపోతున్న చోరీలు

**● గ్రామాలలో అన్నీ తెలిసిన వ్యక్తులే దొంగతనాలు సహకరిస్తున్నారా**

**● అనే అనుమానాలు భావిస్తున్నాయని ఆరోపణలు..**

**● పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**






**ఓబులవారిపల్లి జులై 11:**–రోజురోజుకు ఓబులవారిపల్లి మండలంలో హైవే రోడ్డు పక్కన మండల అటవీ శివారు గ్రామాల్లో సైతం దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు గతంలో ముక్కు వారి పల్లి గ్రామంలోని నాలుగు దపాలుగా సీసీ కెమెరాలు కల్లుగట్టి 32 తులాలు అంతకుముందు వరుసగా మూడేళ్లలో చోరీలు జరిగినప్పటికీ తరచూ దేవాలయా ల్లో దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు కొంతవరకు పోలీసులు చొరవ తీసుకొని రికవరీ చేసినప్పటికీ గత రెండు రోజుల క్రితం కొత్త మంగంపేట గ్రామంలో లావులూరు మాధవి అనే ఇంటిలో 32 వేల డబ్బు కొంత బంగారం దొంగిలించబడ్డాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అయినప్పటికీ ఇంతవరకు రికవరీ కాలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే. నెలలు కనీసం నాలుగైదు చోట్ల మండలంలో చోరీలు జరుగుతూ ఉన్నాయి పోలీసులు నిరా ఏర్పాటు చేసినప్పటికీ పోలీసులు కళ్ళు నొప్పి చోరీలకు పాల్పడుతున్నారు వీరికి గ్రామంలో కొంతమంది సమాచారం ఇస్తూ దొంగతనాలకు సహకరిస్తున్నట్లు సమాచారం ఏది ఏమైనా పోలీసులు కొంతవరకు కొన్ని చోట్ల విఫలమైనట్లు తెలిసినప్పటికీ వడ్డిపల్లి ఎద్దులయ్య గారి ఇంట్లో కూడా గతంలో చోరీ జరిగింది ఇంతవరకు రికవరీ కాలేదని వారు ఆరోపిస్తున్నారు ఏది ఏమైనా పోలీసులు గట్టి చర్యలు తీసుకొని దొంగతనాలు జరుపుకున్న తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు మరోపక్క ఎక్కడికైనా వెళ్లేటప్పుడు ఇంటి నివాసాల వద్ద జాగ్రత్త తీసుకొని అటు చుట్టుపక్కల వారికి పోలీసు అధికారులకు కూడా ఎక్కడికైనా ప్రజలు వెళ్లేటప్పుడు వారి ఇల్లు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందని పోలీసులు సూచిస్తున్నారు ఏది ఏమైనా దొంగతనాలకు అడ్డుపట్టు వేయాలని మండల ప్రజలు పోలీసు అధికారులనుకోరుతున్నారు

# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి జూలై 11: –** శిల్పారామం మాదాపూర్ లో మూడు రోజుల గురు పౌర్ణిమ ఉత్సవాల సందర్భంగా గాయత్రీ స్కూల్ అఫ్ కూచిపూడి డాన్స్ , సంచల న స్కూల్ అఫ్ డాన్స్ మరియు సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ శిష్య ప్రశిష్యులు ప్రముఖ నాట్య గురువులు పద్మ కళ్యాణ్ కి ఆచార్య అభివందనం కార్యక్రమాన్ని సమర్పించారు. శృంగార లహరి కీర్తన, మధుర మధుర , బాల కనకమయి, గణేశా పంచరత్న, దశావతరం , అష్టపది, మూషిక వాహన, వినరో భాగ్యము, మండూక శాబ్దం , హిందోళ తిల్లాన అంశాలను డాక్టర్ జ్యోతి శేఖర్, డాక్టర్ కిరణ్మయి బోనాల , సంచలన, సమ్మోహన, మైథిలి, లహరి, ఉమామహేశ్వరి, రశ్మిత, జానకి, తన్మయి, గాయత్రీ, వైష్ణవి, హేమలత, లక్ష్మి ప్రియా మొదలైన శిష్య ప్రశిష్యులు పద్మకళ్యాణ్ కి గురు సత్కారం చేసారు.

# దళితుల సమస్యల పరిష్కారానికి సహకరించండి



**దేవనకొండ జూలై 11:-** మండలంలో దళితులకు సమస్యలు వస్తే వారి సమస్యల పరిష్కారం కోసం పోలీసు అధికారులు సహకారం అందించాలని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ అన్నారు. శుక్రవారం దేవనకొండ సీఐ వంశీనాథ్ ని దళితుల సమస్యలపై ఎమ్మార్పీఎస్ఎస్ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దరాజు మాదిగ, దేవనకొండ మండలం ఇన్చార్జ్ చెన్నకేశవులు మాదిగ, దేవనకొండ మండలం ప్రధాన కార్యదర్శి హరి మాదిగ, మర్యాదపూర్వక కలిసి పలు సమస్యలపై చర్చించారు.

# ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం అందజేత



**ఆదోని జులై 11:-** ఆసుపత్రిలో వైద్య సేవల కోసం వచ్చే రోగులకు, వారి బంధువులకు మధ్యాహ్నం సరైన సమయంలో భోజనాలు అందక ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారికి వారం వారం అల్పాహారం అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆదోని పట్టణ ఏఐఎంఐఎం ప్రెసిడెంట్ మహమ్మద్ జునైద్ తెలిపారు. శుక్రవారం ఏఐఎంఐఎం నాయకులు స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు వారి బంధువులకు మధ్యాహ్నం అల్పాహారాన్ని పంచిపెట్టారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా సంతృప్తి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి







**రాయచోటి జూలై 11:-** రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుపెరగకుండా ప్రజల మధ్యలోనే ప్రజాదర్బార్ నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు మరియు ప్రజల ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు...

# ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**● ప్రారంభోత్సవానికి వైద్య శాఖమాత్యులు డుమ్మా! ● అదే బాటలో మంత్రులు టిజీ భరత్, బీసి జనార్ధన్ రెడ్డి, అనంత ఎంపీ అంబికా సైతం డుమ్మాలే. ● మంత్రుల పని తీరుపై బాబు అసహనం. ● సుఖాలు మంత్రులవి.. కష్టాలు తండ్రీ కొడుకులవీ -హవ్వ!! ఇదెక్కడి న్యాయం?**




**ఉరవకొండ జులై 11.** అనంతపురం జిల్లారాయదుర్గం నియోజకవర్గంలోని కూటమి సుపరిపాలన తొలి అడుగులో భాగంగా, కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యంగ్ డైనమిక్ లీడర్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కాలువ శ్రీనివాసులు తో కలసి ప్రారంభించారు మంత్రిపయ్యావుల కేశవ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేశారు ప్రజలు గజ మాలతో సత్కరించారు..ఈ ముఖ్య కార్యక్రమానికి వైద్య శాఖా మాత్యులు సత్య కుమార్ యాదవ్ డుమ్మా కొట్టారు. ఆలాగే మంత్రులు టీ జీ భరత్, బీసి జనార్ధన్ రెడ్డి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ లు సైతం డుమ్మా కొట్టారు.ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరుపట్ల అసహనం వ్యక్తం చేసిన సంగతులు తెలిసిందే. ప్రభుత్వ పథకాల ప్రచారానికి మంత్రులు దూరమా? లేక భారమా అనే విమర్శలు ప్రజలు గుప్పిస్తున్నారు.ఇక మరో విషయం కూటమినాయకులు, కార్యకర్తలు సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో గైర్హాజరీ అవుతున్నారనేది స్పష్టమవుతుంది. ప్రజలకు సుపరిపాలనఅందించే సంకల్పంతో ముఖ్యమంత్రి పెద్ద బాబు, చిన్న బాబులు, తండ్రి కుమారులు కష్ట పడుతుండగా మిగతా నేతలు కష్ట పెడుతున్నారు. కష్టాలు ఒకరివి సుఖాలుమరొకరివా అని జిల్లా ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

# దేశాభివృద్ధికి మనిషే మూలధనం

**● పెరుగుతున్న జనాభాపై అవగాహన**

**● డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి**




**రాయచోటి జూలై 11-** దేశ అభివృద్ధికి మానవ వనరే అసలైన మూలధనమని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం డైట్ నందు ఏర్పాటు చేసిన సెమినార్ లో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జనాభా, దాని ప్రభావాలు, సవాళ్లు , పరిష్కారాలపై అవగాహన కల్పించడమే ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. సుస్థిరాభివృద్ధి సాధించడం ద్వారా అధిక జనాభా వలన ఏర్పడే సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. 1991 తరువాత నుంచి జనాభా సంఖ్యా పరంగా పెరిగినా, అంతకుముందు సంవత్సరాలతో పోల్చుకుంటే పెరుగుదల రేటు మాత్రం క్రమంగా క్షణిస్తోందన్నారు. దానికి కారణం తక్కువ మందిని కని సక్రమంగా పెంచి, అన్నీ సమకూర్చగలిగితే చాలనే భావన పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలలో ఏర్పడి వారు చిన్న కుటుంబాలకే మొగ్గు చూపడమేనన్నారు.రాబోయే 25 సంవత్సరాలలో భారతదేశంలో వృద్ధుల సంఖ్య పెరిగి యువజనుల సంఖ్య తగ్గడం ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఒకరిద్దరు కాదు ముగ్గురు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలను కనాలన్న సూచనలు వస్తున్నాయన్నారు. అనంతరం సెమినార్ లో పాల్గొని ప్రతిభ చూపిన తన్మయి, తస్మియా, తహేర, సాదిక్ విద్యార్థులకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్స్ శివ భాస్కర్, వై సి రెడ్డప్ప రెడ్డి, గిరిబాబు యాదవ్, తిరుపతి శ్రీనివాసులు, శివ ప్రసాద్, కలీముల్లా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు డబ్బాలు కొట్టుకోవడం బాధాకరం: పసుపులేటి సాయి దత్త

**చెన్నూరు జులై 11:-** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం రూపకర్త తన కుమారుడు లోకేష్ అంటూ డబ్బాలు కొట్టుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎవరో చేసిన దానిని తన ఖాతాలో వేసుకోవడం బాధాకరమని వై ఎస్ ఆర్. ఎస్ యు.జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పసుపులేటి దత్త సాయి, కమలాపురం నియోజకవర్గ వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి, కడప నియోజకవర్గం వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు శివారెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ ఎర్రసాని నిరంజన్ రెడ్డి లు అభివర్ణించారు.ఈ సందర్భంగా వారు శుక్రవారం చెన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ, అమ్మ ఒడి, తో పాటు అనేక రకాలైనటువంటి సంక్షేమ పథకాలను ఐఏఎస్ అధికారుల సహాయసకారంతో తన తెలివితేటలతో రూపు దిద్దిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఈ విషయం ప్రజలందరికీ తెలుసని అలాంటిది ఇటు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అటు ఐఏఎస్ అధికారుల అపారమైనటువంటి అనుభవంతో తెలివితేటలతో ప్రజలకు మంచి మంచి పథకాలను అహర్నిశలు కష్టపడి పథకాల అమలుకు తమ మేధస్సుకు పదును పెట్టి ఆ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఐఏఎస్ అధికారులను గుర్తు చేయకపోగా ఆ క్రెడిట్ అంతటినీ తన కుమారుడు లోకేష్ కు అంటగట్టడం ఎంతవరకు సబబు, ఎంతవరకు న్యాయం అంటూ వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు.




# సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన తెలుగుదేశం నాయకులు



**యాడికి జులై 11 :-** యాడికి మండలంలో సుపరిపాలన లో భాగంగా తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు ,69 బూతుల నందు అంకాలమ్మ వీధి నందు రెండవ రోజు గడప,గడపకు తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకుని పార్టీ ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను వివరిస్తూ సుపరిపాలన ఏవిధంగా ఉంది ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా ప్రతి మహిళ ప్రతి కుటుంబ సభ్యులతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ పరిపాలనపై ప్రజలు చాలా ఆనందం వ్యక్తం చేయడం జరిగింది తల్లికి వందనమైతేనేమి, 4000 రూపాయలు పించన్, అయితేనేమి, ఉచిత సిలిండర్, చెప్పిన పథకాలు అమలు జరిగాయని యాడికి పట్టణంలో ముఖ్యంగా త్రాగునీరు సమస్య గతంలో ఉండటంతో ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి ఆదేశాలతో నీటి సమస్య లేకుండా ప్రజలకు ప్రతిరోజు నీరు అందడంతో చాలా ఆనందంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో69 బూత్ కన్వీనర్ మధురాజు. 69వ బూత్ కన్వీనర్ , ఫైబర్ చందు , సెల్ పాయింట్ చాంద్ భాషా తెల్లాకుల కేశవ, వెంకటేష్ కోట వీధి షెక్ష, బోయపాండు, సురేష్ యాడికి పొట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలలు బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోండి

**● ఏపిజీబీ ద్వారా పిఎంజెజెబివై,పి.ఎం.ఎస్.బి.వై ఇన్సూరెన్స్ పథకాలను చేసుకోండి ● ఏపీఎం ఆంజనేయులు,ఏపీజీబీ బ్రాంచ్ మేనేజర్ జయచంద్రలు**




**వేముల జులై 11:-** మండల వ్యాప్తంగా ఉన్నటువంటి డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు మరియు ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు.వేముల మండల పరిధిలోని స్థానిక దుగ్గనగారి పల్లెలో శుక్రవారం ఉదయం డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు మరియు ఇన్సూరెన్స్ కార్యక్రమాల పై ఏపిఎం ఆంజనేయులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అయితే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేముల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జయచంద్ర హాజరయ్యారు.అందులో బాగా ఆయన మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా పి.ఎం.జె.జె.బి.వై (ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన) 436 రూపాయలు మరియు పి.ఎం.ఎస్.బి.వై (ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన) 20 రూపాయలనీ ఈ రెండు పథకాలకు రూ.456 చెల్లించిన బ్యాంకు ఖాతా దారులకు ఇన్సూరెన్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు ఈ పథకాలను నమోదు చేసుకోవచ్చని,అలా చేసుకున్న వారికి ఏవైనా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు.అలాగే డ్వాక్రా మహిళలు మరియు వారి కుటుంబ సభ్యులు 18 సంవత్సరాల వయసు నుండి ఇన్సూరెన్స్ కి అర్హులని తెలిపారుకమ్యూనిటీ కో-ఆర్డినేటర్ నాగేశ్వరి,గ్రామ సమాఖ్య అసిస్టెంట్ గంగా సౌజన్య,గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు,డ్వాక్రా మహిళలు రైతులు పాల్గొన్నారు.

# ఆటోలలో ప్రమాదకరంగా విద్యార్థుల ప్రయాణం

**● పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే ఆటో లోపలికి దూరే ప్రయత్నం చేస్తున్న విద్యార్థులు ● అధికారులు తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటే తప్ప ముప్పు తప్పేలా లేదు..**



**వేంపల్లి జులై 11:-** ప్రతిరోజు ఉదయం ఉదయం 9 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత వేంపల్లి పట్టణ ప్రధాన రహదారులలో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒకొక్క ఆటోలో కనీసం 25 నుంచి 30 మంది విద్యార్థులతో ఆటో టాప్ పై స్కూల్ బ్యాగులతో ఆటో అంచుల్లో విన్యాసం చేస్తున్న విద్యార్థులు దర్శనం ఇవ్వడం మామూలు అయిపోయింది. పట్టణంలోకి రాక మునుపు బడి పిల్లలు ఇ ష్టా ట న ు సా ం ం గా ప్రయాణించి,పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద రాగానే చాకచక్యంగా ఆటో లోపలికి దూరే ప్రయత్నం చేస్తున్నారు.అయితే స్కూల్‌కు చేర్చే ప్రయివేట్ వాహనాలపై ఆ తరహా పర్యవేక్షణ లేకపోవటం కలవరానికి గురిచేస్తోంది.అతి వేగం,ఎంత మంది పిల్లలను ఎక్కిస్తే అంత ఆదాయం అనే ఆలోచనలోనే ఆటో డ్రైవర్లు ఉంటున్నారు.ఇందుకు ముఖ్య కారణం పల్లెల నుంచి పట్టణానికి ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు.కానీ ఏదైన ప్రమాదం జరిగిన తర్వాత బాధపడేకంటే తల్లిదండ్రులు ముందే మేల్కొనాలి.బడి పిల్లలను ఆటోలలో స్కూళ్లకు పంపే తల్లిదండ్రులు ఆటోలలో అసలు ఎంత మంది వెళ్తున్నారన్న విషయాన్ని ముందు తెలుసుకోవాలి.బడి పిల్లలను ఆటోలలో తరలించడం చట్టవిరుద్ధమని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ,ఆటో డ్రైవర్లు ఈ నిబంధనలను పాటించడం లేదు.అయితే ఇప్పటికైనా పాఠశాల యాజమాన్యాలు,తల్లిదండ్రులు ఈ విషయంపై దృష్టి సారించి,పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి,ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకొని,ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు సరైన రవాణా సౌకర్యాలు కల్పించి,అధికారులు ప్రైవేటు పాఠశాలల వాహనాలపై కూడా తగిన పర్యవేక్షణ ఉంచినప్పుడే ఈ ప్రమాద సమస్యలకు స్వస్తి పలకవచ్చు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




**రాయచోటి జూలై 11:-** పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అలాగనే పీజీ విద్యార్థులకు శాపంగా మారినటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేశవ -కాలువ అభివృద్ధి పనుల పరిశీలన



**ఉరవకొండ జులై 11:-** ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ప్రభుత్వవిప్ కాలువ శ్రీనివాసులు శుక్రవారంపలు అభివృద్ధి పనులను పరిశీలించారు. జిల్లా లోని రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామం 137 కిమీ దగ్గర హై లెవెల్ మెయిన్ కాలువఅండర్ టన్నల్ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు.పనులను నాణ్యతతో చేయాలని, వేగవంతం గా చేయాలని ఆదేశాలు ఇచ్చారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ దేవాలయంలో భక్తులకు అన్నదానం



**యాడికి జూలై 11 :-** యాడికి మండలంలో పెద్దమ్మ తల్లి దేవస్థానంలో భక్తులకు అన్నదానం శుక్రవారం చేశారు. దాదాపుగా 500 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. రాత్రికి కుంకుమార్చన ,మణిద్వీప వర్ణన ,భక్తి పాటలు భజన కార్యక్రమం ,మహా మంగళహారతి లు నిర్వహించారు.తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల అభివృద్ధి

**రుద్రవరం,జూలై 11 :** కూటమి ప్రభుత్వ హయాంలోనే ప్రజల అభివృద్ధి చెందుతున్నారని కూటమి నాయకులు మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి, నాయకులు గంతి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రుద్రవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భూమాఅఖిల ప్రియ ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వము అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో రుద్రవరం టిడిపినాయకులు గంతి సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మహిళల కోటాలో బీహార్ ఆదర్శం

మహిళలు విద్యావంతులైనప్పుడు మాత్రమే జనాభా పెరుగుదల అదుపు లోకి వస్తుంది. మహిళలు నిరక్షరాస్యులుగా ఉండటం వల్ల అణిచివేతకు గురౌతూ జనాభా నియంత్రణను కట్టడి చేయలేకపోతున్నారు. వారు విద్యావంతులైతేనే జనాభా నియంత్రణ సాధ్యమవుతుంది' అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 2023 జనవరిలో బీహార్ రాష్ట్రంలో సమాధాన్ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న సమయంలో వ్యాఖ్యానించడం మహిళల సాధికారతపై ఆయనకున్న అంకిత భావాన్ని తెలియజేస్తుంది. తాజాగా బీహార్‌లోని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నితీశ్ కుమార్ నిర్ణయించడం మహిళల కోటా విషయంలో ఆదర్శబాటలో ముందడుగు వేసినట్టు స్పష్టమవుతోంది.అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగనున్నందున మహిళల ఓట్లను గుత్తగోలుగా కొల్లగొట్టడానికి ఈ ఎత్తుగడ అని విపక్షాల నుంచి విమర్శలు వస్తున్నా ఈ నిర్ణయం మహిళల జీవితాల్లో ప్రగతిదాయకమైన మార్పు తీసుకు వస్తుందని చెప్పవచ్చు. మద్యపాన నిషేధం, కులగణన వంటి బృహత్తర ప్రణాళికలను అమలులోకి తెచ్చి దేశం మొత్తం మీద ప్రత్యేకతను సాధించుకున్న బీహార్ రాష్ట్రం మరో సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. బీహార్‌లో శాశ్వత నివాసితులుగా ఉన్న స్థానిక మహిళలకే కులాలకు అతీతంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అన్ని విభాగాల పోస్టులకు ఈ ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. స్థానికత అంటే కనీసం మూడేళ్ల నుంచైనా బీహార్‌లో ఉంటున్నట్టు ఆధారాలు చూపించాలి. స్వంతగా ఇల్లు లేదా భూమి ఉండాలి. మహిళలకైతే రాష్ట్రానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగి ఉండాలి. ఈ నిర్ణయం బీహార్ రాష్ట్రేతర మహిళా ఉద్యోగులపై ఎలాంటి నష్టం కలిగించదు. ఎందుకంటే ఇదివరకే వీరు 35 శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు పొందారు. ఇప్పుడు నిబంధన ప్రకారం బీహార్ నివాసులు కాని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అర్హత ఉండదు.2016 లో కూడా నితీశ్ ప్రభుత్వం మహిళలకు 35 శాతం రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చింది. అప్పుడు ఆర్‌జెడి, కాంగ్రెస్ మిత్రపక్షాలతో జెడి(యు) అధికార కూటమికి కూడా ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ ఉండేవారు. అప్పుడు మహిళలకు 35 శాతం రిజర్వేషన్ ముఖ్యంగా పోలీస్ రిక్రూట్‌మెంట్, కో ఆపరేటివ్ సొసైటీలు తదితర కొన్ని రంగాలకే ఈ రిజర్వేషన్ అమలు చేశారు. అంతకు ముందు 2013లో పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ అమలుకాగా, కోఆపరేటివ్ సొసైటీల్లో 50 శాతం వరకు మహిళలకు రిజర్వేషన్ కల్పించి మహిళా పక్షపాతిగా నితీశ్ పేరు తెచ్చుకున్నారు. బాలికల విద్యకు సంబంధించి ముఖ్యమంత్రి బాలికా సైకిల్ యోజన (నగదు పంపిణీ), ముఖ్యమంత్రి కన్యా ఉద్ధవ్ యోజన (విద్యార్థినులైన బాలికలకు ఆర్థిక సాయం) అమలు చేశారు.2016 లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్‌లో 'స్థానికులు' అన్న పరిమితి విధించకపోవడం విమర్శలకు దారి తీసింది. కానీ ఇప్పుడు 'స్థానికత' తప్పనిసరి చేయడంతో రాష్ట్రంలోని మహిళలకే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం లభించింది. దేశంలోనే మూడవ అత్యధిక జనాభా కలిగిన బీహార్‌లో 2001లో 8.3 కోట్ల మంది ఉండగా, 2011 నాటికి 10.41 కోట్ల మంది ఉన్నారు. వీరిలో పురుషులు 5,42.78,157 కాగా, మహిళలు 4,98,21, 295 మంది వరకు ఉన్నారు. ఈ దశాబ్ద కాలంలో జనాభా పెరుగుదల 28.43 శాతం వరకు కనిపించింది. జనాభా వేగంగా పెరుగుతుండడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. నిరుద్యోగం, ఆర్థిక అసమానత, పరిమిత వనరులు, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు, విద్యావకాశాలు ఇవన్నీ సవాలుగా నిలిచాయి. 2023 కులగణన ప్రకారం బీహార్‌లో అక్షరాస్యత 79.8 శాతం వరకు పెరిగింది. 2011లో 61.18 శాతం మాత్రమే ఉండేది. అంటే 18 శాతం దశాబ్ద కాలంలోపెరిగింది.రాష్ట్ర జనాభాలో 1.57 శాతం కన్నా తక్కువ




మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారు. గత నెల వరకు పోలీస్ శాఖలో 36 వేల మంది మహిళలు పని చేస్తున్నారు. 2007 నుంచి 2.5 లక్షల కన్నా ఎక్కువ మంది మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా నితీశ్ ప్రభుత్వం పాలనా సంస్థల్లో కూడా మహిళలకు పట్టం కట్టింది. పంచాయతీల్లో గత కొన్నేళ్లుగా మహిళలకు 50 శాతం కోటా కల్పించింది. మహిళా స్వయం సహాయక సంఘాలు కూడా 10 లక్షల కన్నా ఎక్కువే ఉన్నాయి.ఇక వివిధ రాష్ట్రాల్లో మహిళల ఉద్యోగ కోటాను పరిశీలిస్తే 2006లో ఉత్తరాఖండ్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా అభ్యర్థులకు 30% సమాంతర రిజర్వేషన్ కల్పించింది. ఆ రాష్ట్రంలో నివసించే స్థానిక మహిళలకే వర్తింపచేసింది. 2022 లో కర్ణాటక ప్రభుత్వం అన్ని విభాగాల్లో అవుట్ సోర్స్ మహిళా ఉద్యోగులకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసింది. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హౌస్ కీపింగ్ సిబ్బంది, ఇతర గ్రూప్‌డి ఉద్యోగులు, డ్రైవర్లను అవుట్ సోర్సింగ్ ద్వారా నియమించింది. స్వయం ప్రతిపత్తి సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఈ రిజర్వేషన్ వర్తించేలా చర్యలు తీసుకుంది. 2022లో మహిళా దినోత్సవం సందర్భంగా త్రిపుర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో , ఉన్నత విద్యాసంస్థల్లో మహిళలందరికీ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయించింది. 2020 లో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం పంజాబ్ సివిల్ సర్వీస్, బోర్డులు, కార్పొరేషన్లకు ప్రత్యక్ష నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ఆమోదించింది.

# పెరుగుతున్న జనాభా.. తగ్గుతున్న వనరులు




జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది. జనాభా ఇంతై%ొ% ఇంతింతై%ొ% అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుం ది భూమాత భారం ఎంతని మోస్తుంది పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమవుతాయి ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది అంతా అగమ్యగో చరం. ప్రమాదకరం. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభా వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలి.ఆధునిక కాలంలో మానవ వనరులకు చాలా ప్రాధాన్యత పెరిగింది. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా వనరులు పెరగడం లేదు. ముఖ్యంగా సహజ వనరులు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. 1987 'జులై 11' న ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకుంది. ఆ రోజును 'ప్రపంచ జనాభా దినం' గా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. ఇక 1989 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. నానాటికీ పెరుగుతున్న జనాభా.. తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించడమే 'ప్రపంచ జనాభా దినోత్సవ' ఆశయం. 2008 జూన్ 28 నాటికి ప్రపంచ జనాభా 6.7 బిలియన్ల వద్ద ఉండగా, 2012 నాటికి ఏడు బిలియన్లను చేరుకుందని ఐరాస తెలిపింది. మరో యాభై ఏళ్లలో ప్రపంచ జనాభా 9 బిలియన్లను చేరే అవకాశముందని కూడా సమితి పేర్కొంది.కాగా.. అమెరికా 304 మిలియన్ల మంది జనాభాతో మూడో స్థానంలో ఉండగా%ొ% భారత్, చైనాలు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా సమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. భూమండలంలో మానవజాతి అతి వేగంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనాభా నియంత్రణ, స్థిరీకరణ లాంటి అనేక విషయాలపై జనంలో అవగాహన పెంచడం, చైతన్యం తీసుకురావడం ఈ ఉత్సవ ముఖ్యోద్దేశం. జగత్తులోని జీవరాసులలోకెల్లా మానవజాతి అత్యంత తెలివైనది.మానవుడు తను జీవించడానికి ప్రకృతి సిద్ధమైన వనరులను, భూ, జల సంపదను వాడినంతగా ఈ జగత్తులో మరే ప్రాణి వాడదు. అంతేకాదు. మానవజాతి తన మనుగడ కోసం, అవసరాల కోసం, విలాసాల కోసం ఇతర ప్రాణులను కూడా సహజ వనరులతోపాటు సమూహంగా నాశనం చేయగలదు. మానవుడు తన అవసరాలు, విలాసాల కోసం అద్భుతాలను సృష్టిస్తున్నాడు. ఈ పరివర్తన వెనుక ప్రకృతి వనరుల నిర్మూలనలు, పశు, పక్ష, వృక్ష జాతి వినాశనలు, బలి దానాలు దాగి ఉన్నాయి అన్న నగ్నసత్యాన్ని విస్మరించకూడదు. జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది.జనాభా ఇంతై%ొ% ఇంతింతై%ొ% అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుంది భూమాత భారం ఎంతని మోస్తుంది పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమవుతాయి ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది అంతా అగమ్యగోచరం. ప్రమాదకరం. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభా వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలి. ఈ ఆలోచనలు ప్రపంచ గణాంక శాస్త్రవేత్తలను, జనాభా నియంత్రణ నిపుణులను సుమారు అర్ధశతాబ్దం క్రితమే జాగరూకల్ని చేసాయి. అప్పటి నుంచి ప్రపంచ జనాభాను కట్టుదిట్టం చేయాలని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ప్రపంచ దేశాలలో చర్యలు మొదలైనాయి.హద్దూ, అదుపు లేకుండా పెరిగే ప్రపంచ జనాభాను పరిశీలిస్తే ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకుందో బోధపడుతుంది. తాజా గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా గడియారం ప్రకారం ప్రతి సెకనుకూ ఐదుగురు పుడుతున్నారు. ఇద్దరు చనిపోతున్నారు. అంటే ప్రపంచంలో భూమి మీద ప్రస్తుతం ఒక సెకెండుకు సగటున ముగ్గురు పెరుగుతున్నారన్నమాట. ఇంకా లోతుగా పరికిస్తే నిమిషయానికి 180 మంది, గంటకు 10,800 మంది, రోజుకు 2,59,200 మంది ప్రతి ఏడాదికి 9,46,08,000 పెరిగిపోతున్నారు. మరో పక్క భూ సంపద క్షీణిస్తున్నది. 2011 మార్చి 1వ తేదీ నాటికి మన దేశ జనాభా 121,01,99,422. అందులో పురుషులు సుమారు 62 కోట్లు కాగా, స్త్రీలు సుమారు 58 కోట్ల పైచిలుకు మాటే. ఇంకో వాస్తవం గత పదేళ్ళకాలంలో మన దేశ జనాభా 18.1 కోట్లు పెరిగింది. మన దేశ జనాభా అమెరికా, ఇండోనేషియా, బ్రెజెల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానం. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా అధికారింకంగా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోవాలి లేదా ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం, కరువు రక్కసులు పడగలిప్పడం అనివార్యం అనడంలో మరో మాట లేదు. 2024లో ప్రపంచ జనాభా 8.1 బిలియన్లుగా వుంది.ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కోసం నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. అయినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాం.

# మాదిగలు మహారాజులు, జాంబవంతుని వారసులు






హిందు పురాణాలలోని సంకల్ప మంత్రంలో 'జంబుద్వీపే భరతవర్షే భరతఖండే పదాలు ఉచ్చరింస్తారు. వీటి ప్రకారం ఒకప్పుడు జంబుద్వీపం, అందులో భారతదేశం భాగమని అర్థమవుతుంది. మరి ఈ జంబూద్వీప భూమండలానికి తొలి మూలపురుషుడు, జాంబవ మహాచక్రవర్తి అని 'జాంబవ ఇతిహాసం' చెబుతున్నది. ఇది డక్కలి వారి మౌఖిక జానపద చరిత్ర. జాంబవంతుడు ఈ భూమికి ఆది దేవుడు, మహాప్రభువు, మహారాజు.ఈ దేశాన్ని మొదట జంబూద్వీపం అనే వారని జానపద ఇతిహాసం, మౌఖిక చరిత్ర, శాస్త్రీయ పరిశోధనలు, చరిత్రకారులు, విదేశీ సాహిత్య ఆధారాలు చెబుతున్నాయి. ఈ నేలకు మొదటగా పేరు పెట్టింది మాదిగ జాతి బిడ్డని, మన ఉనికిని, గొప్పతనాన్ని చాటిచెపుతున్నాయి. నేటి మాదిగలు జాంబవంతుని వారసులు, జాంబవంతుని వారసత్వంగా వచ్చిందే ఈ మానవజాతి. అందుకే సమస్త మానవాళి గురించి జరిపే ప్రపంచ జనాభా దినోత్సవ రోజైన జులై 11 జాంబవంతుని జయంతినీ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నారు. జంబుద్వీపం అంటే కేవలం భారత ఉపఖండమే కాదు. ఇందులో ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా ఉండేవి.భరతవర్షం అని పిలబడే భారతదేశం కూడా భాగమే. భారతదేశం ఈజిప్టు, అఫ్ఘానిస్తాన్, బలుచిస్తాన్, ఇరాన్, సుమేరియా, క్యాస్పియన్ సముద్రం వరకు వ్యాపించి ఉండేది. జంబుద్వీపానికి మొదటి పాలకుడు జాంబవంతుడు.ఆయనే భూమిపై మానవ నాగరికతను, సంస్కృతిని, విలువలను నెలకొల్పాడని చరిత్ర చెబుతుంది. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని నేర్పిన గొప్ప మహనీయుడు. గణతంత్ర విలువల ద్వారా రాజ్యాన్ని పాలించిన రాజు. మనుషులకు ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించిన గొప్ప దేవుడు. కుల, మత, వర్ణ భేదాలు లేకుండా మనుషుల మధ్య ప్రేమను నింపి, మానవ విలువలతో రాజ్యాన్ని ఏలాడు. స్త్రీలను గౌరవించే మాతృస్వామ్య వ్యవస్థ కేంద్రంగా జాంబవ చక్రవర్తులు రాజ్యపరిపాలన చేసేవారు.

# ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు

- ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్న బుమ్రా
- ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్



లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో రెండో రోజు 387 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రెండన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్‌ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు.ఓవర్ నైట్ స్కోర్ 251-4తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 136 పరుగులు జోడించి చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఇందులో బుమ్రా 4 వికెట్లు తీయగా, సిరాజ్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన కొద్ది సేపటికే బెన్ స్టోక్స్ (44) ఔటయ్యాడు. దీంతో ఇంగ్లాండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఇక వ్యక్తిగత స్కోర్ 99తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన రూట్ మరో 5 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్‌లో 37వ టెస్టు సెంచరీ నమోదు చేశాడు. సెంచరీ తర్వాత కాసేపటికే రూట్‌ను కూడా బుమ్రానే పెవిలియన్ చేర్చాడు.రూట్ ఔటైన తర్వాతి బంతికే ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్‌ను సైతం బుమ్రా బుట్టలో వేసుకున్నాడు. దీంతో 271 పరుగులకు ఇంగ్లాండ్ 7 వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత స్మిత్- కార్స్ మంచి పార్ట్‌నర్‌షిప్ చేయడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ మళ్లీ నిలబడింది. దీంతో 353-7తో మంచి స్థితిలోనే ఇంగ్లాండ్ లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.లంచ్ తర్వాతి ఓవర్లోనే స్మిత్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే జోఫ్రా ఆర్చర్‌ను బుమ్రా అద్భుత బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చివర్లో బషీర్‌తో కలిసి కార్స్ కాసేపు పోరాడాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. కాసేపటికి కార్స్‌ను సిరాజ్ ఔట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. దీంతో పేస్‌కు అనుకూలమైన ఈ పిచ్‌పై 9 వికెట్లు ఫాస్ట్ బౌలర్లే పడగొట్టారు. ఒక వికెట్ స్పిన్నర్ (జడేజా)కు దక్కింది.తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్‌ను పెవిలియన్‌కు పంపి టీమ్‌ఇండియాను గేమ్‌లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చర్‌ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.

# వైభవ్ టీమిండియాలో అరంగేట్రం చేయడం కష్టమే..


భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డే క్రికెట్‌లో పేలుడు బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆతిథ్య ఇంగ్లాండ్ అండర్-19తో జరిగిన ఈ సిరీస్‌లో వైభవ్ 5 మ్యాచ్‌ల్లో 355 పరుగులు చేశాడు. ఇందులో 29 సిక్సర్లు, 30 ఫోర్లు ఉన్నాయి. ఇంతటి పేలుడు బ్యాటింగ్ చేసినప్పటికీ, వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం టీమిండియాలో చోటు దక్కడం కష్టమే.వైభవ్ సూర్యవంశీ.. భారత సీనియర్ జట్టుకు ఎంపిక కావడానికి మరో ఏడాది వేచి చూడాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐసీసీ కొత్త నియమం. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు 14 సంవత్సరాలు. ఐసీసీ నిబంధనల ప్రకారం, జాతీయ జట్టుకు ఆడే ఆటగాడికి కనీసం 15 సంవత్సరాలు నిండాలి. 2020లో, ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారమే జాతీయ ఆటగాళ్ళను ఎంపిక చేస్తారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అంటే వచ్చే ఏడాది మార్చి 27 నాటికి అతనికి 15 సంవత్సరాలు నిండుతాయి. అప్పుడే అతను జాతీయ జట్టుకు అర్హత సాధిస్తాడు.గతంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి ఉండేది కాదు. దీని కారణంగా, పాకిస్తాన్‌కు చెందిన హసన్ రాజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ప్రస్తుత పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం కష్టం.కానీ ప్రస్తుతం భారత టీ20 జట్టులో చోటు కోసం భారీ సంఖ్యలో ఆటగాళ్లు ఎదురుచూస్తున్నారు. అందువల్ల, బీసీసీఐ అలాంటి అభ్యర్థన చేసే అవకాశం లేదు. దీని కారణంగా, వైభవ్ సూర్యవంశీ భారతదేశం తరపున అంతర్జాతీయంగా అరంగేట్రం చేయడానికి కనీసం ఒక సంవత్సరం వేచి ఉండాల్సి ఉంటుంది.



# ఆసియా కప్ 2025 రద్దు అయ్యే అవకాశం!!



సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 మరింత ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు టోర్నమెంట్ రద్దు అయ్యే అవకాశం ఉంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి, శ్రీలంక క్రికెట్ కీలక అడుగు వేసి జులై 24న ధాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నాయి. టెలికాం ఆసియా స్పోర్ట్ నివేదిక ప్రకారం, ఈ ఆరు దేశాల టోర్నమెంట్ ప్రారంభానికి రెండు నెలల కన్నా తక్కువ సమయం మిగిలి ఉన్న సమయంలో రెండు బోర్డులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. సమావేశం ప్రణాళిక ప్రకారం జరుగుతుందని %ూజజ% ధృవీకరించినప్పటికీ, భారత్, శ్రీలంక లేకపోవడం ఈ టోర్నమెంట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కావచ్చు, కానీ అంతకు ముందు, జూలై 24న ధాకాలో జరగనున్న ఏసీసీ సమావేశంలో బీసీసీ, శ్రీలంక క్రికెట్ పాల్గొనకపోవడం వల్ల టోర్నమెంట్ జరగడంపై ప్రశ్నలు తలెత్తాయి. ఏసీసీ సమావేశం ధాకాలో జరగడంపై బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు.భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనను నిరవధికంగా వాయిదా వేయాలని బీసీసీఐ ఇటీవల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)ని ఒప్పించింది. ఈ పర్యటన ఆగస్టులో జరగాల్సి ఉంది. కానీ ఏసీసీ ఢాకాలో తన సమావేశాన్ని నిర్వహించింది, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితి బాగా లేనందున బీసీసీఐ సంతోషంగా లేదు. ఆసియా కప్ నిర్వహణపై బీసీసీఐ మౌనం వహించడం స్పాన్సర్లను, ప్రసారకర్తలను గందరగోళానికి గురి చేసిందని నివేదికలు చెబుతున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) హైబ్రిడ్ మోడల్‌పై అంగీకరించిందని, దీని కింద పాకిస్తాన్ వేరే దేశంలో ఏదైనా అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత్‌తో మ్యాచ్‌లు ఆడుతుందని నివేదిక పేర్కొంది. భారతదేశం ఇప్పటికీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాలని యోచిస్తోందా అని తెలుసుకోవడానికి ఏసీసీ అధికారికంగా బీసీసీఐని విచారించింది.సభ్య దేశాలన్నీ తమ ఏర్పాట్లను ఖరారు చేసుకోవడానికి 15 రోజుల సమయం ఇచ్చామని ఏసీసీ అధికారి ఒకరు తెలిపారు. ఏదైనా సభ్య దేశం స్వయంగా హాజరు కాకూడదనుకుంటే, వారు ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చు. కానీ సమావేశం ఢాకాలో మాత్రమే జరుగుతుంది. అయితే, భారత్, శ్రీలంక దీనిపై ఆసక్తి చూపలేదు. యాదృచ్ఛికంగా బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ ఆగస్టులో పరిమిత ఓవర్ల సిరీస్‌ను నిర్వహించాలని యోచిస్తున్నాయి. బీసీసీఐకి మూడు-నాలుగు బోర్డుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని ఆ అధికారి తెలిపారు. మేం దానిని పరిశీలిస్తున్నాం. భారత జట్టు రెండు-మూడు నెలలు ఖాళీగా కూర్చోవాలని బోర్డు కోరుకోదు. ఆసియా కప్ ఆతిథ్య హక్కులను నిలుపుకోవాలని బీసీసీఐ భావిస్తున్నప్పటికీ, టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌కు సన్నాహాలను ఖరారు చేసే ముందు ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉంది. ఈ సంవత్సరం పాకిస్తాన్ హాకీ జట్లకు ఆతిథ్యం ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, అయితే క్రికెట్ వేరే విషయం అని అధికారి తెలిపారు. ఏసీసీ శ్రద్ధ చూపకపోతే, బీసీసీఐ కూడా ఆసియా కప్ నుంచి వైదొలగవచ్చు.



# హెచ్‌సీఏ అవకతవకల వ్యవహారంలోకి ఈడీ ఎంట్రీ

- ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ

హెచ్‌సీఏ వివాదం కీలక మలుపు తిరిగింది. అవకతవకల వ్యవహారంలోకి ఈడీ ఎంట్రీ అయింది. ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. ఇప్పటికే ఈడీ దగ్గర హెచ్‌సీఏకు చెందిన రెండు కేసులు ఉన్నాయి. జగన్ మోహన్ రావు వ్యవహారంతోపాటు బీసీసీఐ నిధుల దుర్వినియోగంపై ఈడీ విచారణ చేపట్టింది. కోట్ల రూపాయల నిధుల గల్లంతు, కాంట్రాక్ట్ ఇచ్చిన వ్యవహారంపై విచారణ ఈడీ చేపట్టనుంది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాల్లో అరెస్టైన అధ్యక్షుడు జగన్మోహన్ రావు సహా ఐదుగురికి 12 రోజుల పాటు రిమాండ్ విధించింది మల్కాజ్‌గిరి కోర్టు. పోలీసుల రిమాండ్ రిపోర్ట్‌లో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. 2024 మే కంటే ముందు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఘటనలకు సంబంధించి తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి జూన్ 9న ఫిర్యాదు చేశారు. %ఎజూ% ఎన్నికల్లో నిలబడటానికి జగన్మోహన్ రావు అక్రమ ప్రవేశం పొందాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎన్నికల్లో పోటీ చేయడమే కాకుండా అధ్యక్షుడిగా గెలవడానికి నకిలీ పత్రాలు, తప్పుడు అటెస్టెడ్ సంతకాలు ఉపయోగించాడు జగన్మోహన్‌రావు. %ఎజూ%లో నిధుల దుర్వినియోగం జరిగినట్లు %జ×ణ% గుర్తించింది. %ూ=ఎ%తో వివాదం తర్వాత ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ విచారణ రిపోర్టును సీఐడికి అందజేశారు అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి. జగన్మోహన్ రావుపై 465, 468, 471, 403, 409, 420 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదైంది.మాండ్ రిపోర్ట్‌లో మరిన్ని కీలక విషయాలు ఉన్నాయి. జగన్మోహన్‌రావు గౌలిపురా క్రికెట్ క్లబ్ పేరును శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుగా మార్చారని ఆరోపణలున్నాయి. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ డాక్యుమెంట్స్ సంతకాలతో క్లబ్ యజమాని సంతకాలు సరిపోలడం లేదు. సంతకాల ఫోర్జరీపై బలమైన ఆధారాలు సీఐడీకి లభించాయి. %ఎజూ%లో నెలకొన్న అక్రమాలు, తప్పుడు పద్దతులు నిధుల దుర్వినియోగాన్ని వెలుగులోకి తెచ్చిన సీఐడీ%ౌ% నిధులను దుర్వినియోగం చేసినట్టు గుర్తించింది. ఈ కేసులో ఏ1గా జగన్మోహన్‌రావు, ఏ3గా శ్రీనివాసరావు, ఏ4గా సునీల్, ఏ5గా రాజేందర్, ఏ6గా జి.కవిత ఉన్నారు. శ్రీ చక్రక్లబ్‌కు గౌలిపుర క్రికెట్ క్లబ్ అని కూడా పేరు ఉంది. గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యవహారంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గురువారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో %జ×ణ% అధికారులు కేసు నమోదు చేశారు. ఫోర్జరీ చేసిన గౌలిపుర క్రికెట్ క్లబ్ డాక్యుమెంట్ల ద్వారానే జగన్మోహన్ రావు అడుగుపెట్టారు. అప్పట్లోనే జగన్మోహన్ రావు పోటీ చేయడాన్ని మిగతా సభ్యులు వ్యతిరేకించినప్పటికీ అధ్యక్షుడు కాకుండా ఆపలేకపోయారు.

# దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

- ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే
- మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదు
- గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు



గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాభవాన్ని చవిచూడడంతో బీసీసీఐ కొన్ని కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో జట్టు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు ఎక్కువ సమయం కుటుంబానికి కాకుండా ఆటకే కేటాయించాలని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు ముందు గంభీర్ తన తల్లికి అనారోగ్యం దృష్ట్యా స్వదేశానికి వచ్చి వెంటనే ఇంగ్లాండ్ చేరుకున్న సంగతి తెలసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా ప్రధాన కోచ్ బీసీసీఐ నిబంధనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఛతేశ్వర్ పుజారాతో జరిగిన ఇంటర్వ్యూలో కీలక అభిప్రాయాలను పంచుకున్నాడు. ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే అయినా.. దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదని.. దేశం కోసం ఆడేందుకు వచ్చామని అన్నారు. ఏదైనా పర్యటనకు వెళ్లినప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లో చాలా తక్కువ మందితో ఆడాల్సి ఉంటుందని.. వారితో పని చేసి దేశం గర్వపడేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. కుటుంబానికి సమయం కేటాయించాలి.. కానీ దేశం కోసం ఆడేందుకు వచ్చినప్పుడు దృష్టి అంతా ఇక్కడే ఉండాలన్నారు. తన వరకు ఈ లక్ష్యమే ఎక్కువ అని గంభీర్ చెప్పుకొచ్చాడు. మనకు ప్రతిరోజు పోరాటమేనని.. దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఇది తప్పదన్నాడు. మన విజయాలలో కుటుంబాల పాత్ర కూడా ఎక్కువగా ఉంటుందన్నాడు. ఆటగాళ్ల దృష్టంతా పూర్తిగా ఆటపైనే ఉండాలని ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డారు.గతంలో ఈ బీసీసీఐ నిబంధనపై స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ విభిన్నంగా స్పందించాడు. కాస్త అసహనం కూడా వ్యక్తం చేశాడు. దీని వల్లే కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయి ఉంటాడని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. సురేష్ రైనా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, విదేశీ పర్యటనలకు కుటుంబ సభ్యులను అనుమతించకూడదని భారత జట్టు యాజమాన్యం విధించిన నిషేధమే కోహ్లీ, రోహిత్ టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అవ్వడానికి కారణమని పేర్కొన్నాడు. ఇది మళ్లీ వివాదానికి దారితీసింది. ప్రస్తుతం బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఉండి ఉంటే మరిన్ని రికార్డులు సృష్టించేవారని చాలా మంది విమర్శిస్తున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఇక్కడ కూడా సిండికేట్ ఏర్పాటైంది

## : యాంకర్ ఉదయభాను ఆవేదన!

సినీ పరిశ్రమలో అవకాశాలు లేక చాలాకాలంగా కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ప్రముఖ వ్యాఖ్యాత ఉదయభాను మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. టాలీవుడ్‌లో ప్రముఖ వ్యాఖ్యాతగా వెలుగొందిన ఉదయభాను అకస్మాత్తుగా తెరపై కనుమరుగయ్యారు.

పరిశ్రమలో అవకాశాలు కరువవడంతో గత ఏడాది ఓ సభలో ఉదయభాను భావోద్వేగానికి గురయింది. టీవీలో కనిపించి ఐదేళ్లు అయిందని, అయినా అలుపెరగని ప్రయత్నాలు చేయడం వల్లనే ఇంకా నిలబడ్డానని చెప్పుకొచ్చింది. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మనసులో నుంచి తనను తుడిపేయలేరని వ్యాఖ్యానించింది. ఇప్పుడు మరోమారు అంతకు మించిన వ్యాఖ్యలనే ఉదయభాను చేసింది. తాజాగా, సుహాస్ హీరోగా నటించిన 'ఓ భామ అయ్యో రామ' సినిమా ప్రీరిలీజ్ వేడుకకు వ్యాఖ్యాతగా ఉదయభాను వ్యవహరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకుడు విజయ్ కనకమేడల.. వ్యాఖ్యాత ఉదయభానును చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ చాలా రోజుల తర్వాత ఉదయభాను మళ్లీ కార్యక్రమాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.దీనికి ఉదయభాను స్పందిస్తూ ఇదొక్కటే చేశానని, మళ్లీ చేస్తానన్న నమ్మకం లేదని పేర్కొంది. రేపు కార్యక్రమం ఉంటుంది. చేయాలనుకుంటాం, కానీ ఆరోజు వచ్చాక కార్యక్రమం మన చేతిలో ఉండదని, అంత పెద్ద సిండికేట్ ఎదిగిందంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. సుహాస్ మా బంగారం కాబట్టి ఈ కార్యక్రమం చేయగలిగానని చెప్పారు. ఉదయభాను చేసిన ఈ సంచలన వ్యాఖ్యల వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఉదయభాను వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. సిండికేట్ అయి తనను తొక్కివేస్తున్నారన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం పరిశ్రమలో చర్చనీయాంశమైంది.



# మా సినిమాకు ప్రభుత్వ తోడ్పాటు అవసరంలేదు

## : ఆర్.నారాయణమూర్తి



పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. వివిధ సినిమాలకు ప్రభుత్వ రాయితీలు కావాలంటూ నిర్మాణ సంస్థలు విజ్ఞప్తులు చేస్తున్న ఈ తరుణంలో, తన సినిమాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అవసరం లేదంటూ ఆర్. నారాయణమూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు.స్వీయ దర్శకత్వంలో ఆర్. నారాయణమూర్తి నటించిన 'యూనివర్సిటీ పేపర్ లీక్' మూవీ వచ్చే నెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ థియేటర్లో పలువురు ప్రజా ప్రతినిధులు, సాహితీవేత్తలు, కవులు, కళాకారులు ఈ మూవీని వీక్షించారు. నారాయణమూర్తికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం నుంచి రాయితీలు వద్దని, సినిమాను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అద్దంకి దయాకర్ తాను ప్రభుత్వంతో మాట్లాడి 'యూనివర్సిటీ పేపర్ లీక్' సినిమాకి టాక్స్ లేకుండా చేస్తానన్నారని, అలాగే తమ శ్రేయోభిలాషి, ప్రముఖ కవి అందెశ్రీ కూడా ఈ సినిమాకి టాక్స్ రాయితీ ఇప్పించాల్సిందిగా దయాకర్ ను కోరారని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అయితే, తన సినిమాకు ట్యాక్స్ ఫ్రీ అవసరం లేదని నారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి తనకు ఏ సహకారం అవసరం లేదని, అయితే వారి నుంచి తాను కోరుకునేది ఈ సినిమాను ప్రమోట్ చేయడమేనన్నారు. సినిమా జనాల్లోకి వెళ్లేలా చేస్తే, ఏ మాత్రం సినిమా బాగున్నా జనానికి కనెక్ట్ అయి సక్సెస్ అవుతుందని అన్నారు.





# 'మహావతార్' విజువల్ వండర్‌లా ట్రైలర్

హొంబాలే ఫిలిమ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ 'మహావతార్ నరసింహ' విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహావతార్ నరసింహ ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ట్రైలర్ అత్యద్భుతంగా వుంది. హిరణ్యకశిపుడు బ్రహ్మ దేవుడి వరం కోసం ఘోర తపస్సు చేసే సీక్వెన్స్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. విష్ణువుపై భక్తితో ప్రహ్లాదుడు, తన నాస్తిక తండ్రి హిరణ్యకశిపుడి నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటాడు. ప్రహ్లాదుడిని రక్షించడానికి దిగివచ్చిన విష్ణువు అవతారమైన మహావతార్ నరసింహుడి రాకతో ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పించింది. ఎపిక్ విజువల్స్, అద్భుతమైన నేపథ్య సంగీతంతో ఈ ట్రైలర్ విజువల్ వండర్‌లా వుంది. సినిమా నెక్స్ లెవెల్ కి చేరుకుంది. భారతీయ చరిత్ర నుండి ఈ ఐకానిక్ కథను ఇంత అద్భుతంగా చూపడం ఇంతవరకు చూడలేదు.ఈ సందర్భంగా నిర్మాత శిల్పా ధావన్ మాట్లాడుతూ.. "శ్రీ నరసింహ, శ్రీ వరాహుల ఇతిహాస కథను ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రతి ఫ్రేమ్, ప్రతి క్షణం, ప్రతి హార్ట్ బీట్ ఈ గొప్ప కథకు ప్రాణం పోసింది. నర్సింహ గర్జన వస్తోంది"అని అన్నారు. దర్శకుడు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ "మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ మొట్టమొదటి యానిమేటెడ్ ఫీచర్ ట్రైలర్‌ను ఆయన కృపతో ఆవిష్కరించారు. ఆధ్యాత్మిక ప్రయాణం ప్రారంభమైంది"అని తెలిపారు. మహావతార్ నరసింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హొంబలే ఫిలమ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 3డి లో ఐదు భారతీయ భాషలలో 2025 జూలై 25న విడుదలవుతోంది.

# డెకాయిట్ కథలో ఇద్దరూ హీరోలే

## : అడివి శేష్

తెలుగు సినీ ఇండస్ట్రీలో కథల ఎంపికలో, పాత్రల ఎంపికలో డిఫరెంట్ గా ఆలోచించే అతితక్కువ మంది నటులలో అడివి శేష్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 'క్షణం', 'గూఢచారి', 'మేజర్' వంటి సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న శేష్.. కేవలం నటుడిగానే కాదు, రచయితగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఇప్పుడు అతను నటించిన 'డెకాయిట్' అనే సినిమా కోసం ఓ వర్గం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీ భాషల్లోనూ రూపొందుతున్న ఈ సినిమాకు షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో 'క్షణం', 'గూఢచారి' సినిమాల్లో సినిమాటోగ్రాఫర్‌గా పని చేసిన షానియల్.. ఈ సినిమాతో దర్శకుడిగా మారాడు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో అడవి శేష్ మాట్లాడుతూ, "డాకాయిట్ అనే సినిమా రెండు ప్రధాన పాత్రల చుట్టూ తిరుగుతుంది. ఇందులో నేను మాత్రమే కాకుండా మృణాల్ పాత్ర కూడా కథకు అంతే కీలకం. ఇది ప్రేమ కథే అయినా, రెగ్యులర్ ప్రేమ కథ కాదు. ఇందులో భావోద్వేగాలకు ఎక్కువ స్కోప్ ఉంటుంది. అందుకే ఇద్దరి పాత్రలు కూడా బలంగా ఉండాలి. ఈ కథలో నేను ఒక్కడినే లీడ్ అనే భావన నాకు ఎప్పుడూ లేదు. కథ బలంగా ఉండాలంటే ఈగోని పక్కన పెట్టాలి" అన్నారు. అలాగే మృణాల్ గురించి కూడా శేష్ ఆసక్తికరంగా వ్యాఖ్యానించాడు. "మేమిద్దరం ఇండస్ట్రీకి ఔట్‌సైడర్స్. పైగా స్క్రిప్ట్ కోసం ఎంత కష్టమైనా చేయగలమనే ఆత్మవిశ్వాసం మమ్మల్ని కలిపింది. ఆమె పాత్రను రాసిన రైటర్‌గా కూడా నేను చెప్పగలగుతున్నాను, ఈ కథకు ఆమె కీలకం. మేమిద్దరం కలిసి పనిచేస్తున్నప్పుడు ఓ సహజమైన అనుబంధం కనిపిస్తుంది. అందుకే 'డెకాయిట్' ఇద్దరి హీరోల సినిమా అనిపిస్తోంది" అన్నారు. ఇటీవల సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, మేకింగ్ స్టిల్స్ చూసినవారు సినిమాలో శేష్ యాక్షన్, మృణాల్ ఎమోషనల్ స్ట్రాంగ్ గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. డెకాయిట్ గెటప్‌లో శేష్ స్టైల్, మృణాల్ గెటప్‌కి వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ చూసిన తరువాత వీరి కాంబినేషన్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా కథ, టేకింగ్, పాత్రల ప్రాధాన్యం అన్నిటినీ దృష్టిలో పెట్టుకుంటే.. డెకాయిట్ సినిమా ఒక మల్టీ లెవల్డ్ ఎమోషనల్ యాక్షన్ లవ్ స్టోరీగా ఉండబోతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.






కమల్ హాసన్ కూతురుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన శృతి హాసన్ తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. కెరీర్ సాఫీగా సాగుతున్న సమయంలోనే శృతి హాసన్ ప్రేమ వైపు అడుగులు వేసింది. లండన్‌కి చెందిన నటుడు మైఖేల్ కోర్సెల్‌లో చాలా కాలం ప్రేమలో ఉంది. కానీ ఇద్దరి మధ్య కొన్ని విషయాల్లో వివాదాలు తలెత్తడంతో విడి పోయారు. ఇండియాకు పలు సార్లు మైఖేల్ ను తీసుకు వచ్చిన శృతి హాసన్, అతడిని తన తండ్రి కమల్ హాసన్‌కి కూడా పరిచయం చేసింది. ఇద్దరూ కలిసి జీవితం పంచుకోవడం సాధ్యం కాదని భావించి విడి పోయారు. ప్రేమ విషయంలో శృతి హాసన్ చాలా బోల్డ్‌గా ఉంటుంది. తన ప్రేమ విషయాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా చెబుతూనే ఉంది. మైఖేల్ తో బ్రేకప్ తర్వాత శంతను హజారికాతో ప్రేమలో పడిన శృతి హాసన్ పెళ్లి వరకు వెళ్లాలి అనుకుంది. 2020లో మొదలైన వీరి ప్రేమ వ్యవహారం 2024 వరకు కొనసాగింది. కొన్ని కారణాల వల్ల ఇద్దరూ విడిపోయారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు సహజీవనం సాగించిన వీరిద్దరు పెళ్లి చేసుకోవాలని అనుకున్నా కూడా సాధ్యం కాలేదు. అందుకే ప్రేమ, పెళ్లి విషయంలో శృతి హాసన్ చాలా అసహనంగా ఉన్నట్లు తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు చూస్తే అర్థం అవుతుంది. ఇటీవల ఒక చిట్ చాట్‌లో శృతి హాసన్ మాట్లాడుతూ వివాహం చేసుకోవాలంటే ఇరువురిలోనూ నిబద్ధత, విధేయతలు ఉండాలి. కానీ ఒకరిలో మాత్రం అది ఉంటే కలిసి జీవితం ముందుకు సాగడం కష్టం అవుతుందని అంది. ప్రస్తుతం తాను ఒంటరి జీవితంలో ఉన్నాను, ఒంటరితనం నాకు కొత్తేం కాదు, నా జీవితంలో ఎక్కువ సంవత్సరాలు ఒంటరిగానే ఉన్నాను. జీవితంలో చాలా విషయాలను ఒంటరిగా ఉన్నప్పుడు మాత్రమే నేర్చుకున్నాను. కనుక ఒంటరితనం ను ఇబ్బందిగా ఫీల్ కాను అంది. అంతే కాకుండా ఒంటరిగా ఉండటం అనేది తప్పేం కాదని కూడా శృతి హాసన్ చెప్పుకొచ్చింది. పెళ్లి చేసుకోవాలని ప్రస్తుతానికి లేదని, పెళ్లి చేసుకుంటే తల్లిగా బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది.

# విశాఖలో అల్లు అర్జున్ మల్టీప్లెక్స్!

అల్లు అర్జున్ బ్రాండ్ అన్ని వైపులా విస్తరిస్తోంది. ఏసియన్ సినిమాస్ తో కలిసి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ (AAA) హైదరాబాద్ సత్యం థియేటర్ స్థానంలో AAA మల్టీప్లెక్స్ ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మల్టీప్లెక్స్ ని అత్యంత వేగంగా నిర్మించి సినీప్రియులకు అంకితమిచ్చారు. ఎస్.ఆర్. నగర్, అమీర్ పేట్ నడిబొడ్డున స్టూడెంట్స్, స్థానికులకు ఇది హాట్ స్పాట్ గా వెలుగొందుతోంది. ఏఏఏ సినిమాస్ తొలి వెంచర్ ఇప్పటికే గ్రాండ్ సక్సెసైంది.

ఇంతలోనే పలు నగరాలకు ఏఏఏ సినిమాస్ ని విస్తరించాలని ఏషియన్ నారంగ్, అల్లు అర్జున్, అల్లు అరవింద్ బృందం ప్లాన్ చేస్తున్నట్టు కథనాలొచ్చాయి. ఇప్పుడు బీచ్ సొగసుల విశాఖ నగరంలో AAA మల్టీప్లెక్స్ నిర్మాణం మొదలైంది. ఇంతకుముందే అల్లు అరవింద్- ఏషియన్ నారంగ్ మల్టీప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించినట్టు కథనాలొస్తున్నాయి.ఇరు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత సుందరమైన బీచ్ సిటీగా విశాఖపట్నం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఇప్పుడు హైదరాబాద్ తలదన్నేలా జేజమ్మ లాంటి ప్రాజక్టులు ఇక్కడ శరవేగంగా నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్ లో ఉన్న అన్ని బ్రాండెడ్ స్టార్ హొటల్స్, మాల్స్, మల్టీప్లెక్సులకు సంబంధించిన శాఖలు ఇక్కడ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రతిష్ఠాత్మక ఇనార్బిట్ మాల్ కూడా అత్యంత భారీగా విశాఖ నగరం నడిబొడ్డును నిర్మితమవుతోంది. ఈ మాల్ లోనే ఇప్పుడు AAA సినిమాస్ ని కూడా ప్రారంభించేందుకు నారంగ్- అల్లు బృందాలు తహతహలాడుతున్నాయి.




Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656